# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | బుధవారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 259 | 24 జులై, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## బడ్జెట్ రూపకల్పనలో 9 ప్రధానాంశాలు

**కేంద్ర ప్రభుత్వం మంగళవారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ముఖ్యంగా 9 ప్రధాన అంశాలను ఆధారంగా చేసుకుని రూపొందించామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.**

హైదరాబాద్ :

ఉపాధి కల్పన
నైపుణ్య శిక్షణ
ఎంఎస్ఎంఈపై దృష్టి

వాతావరణ మార్పులకు అనుగుణంగా 9 రకాల వంగడాలు అభివృద్ధికి పరిశోధనలు వ్యవసాయంలో ఉత్పాదకత పెంపు కూరగాయల ఉత్పత్తి పెంచేందుకు క్లస్టర్లకు ప్రోత్సాహం స్వయం సమృద్ధి సాధించడం రాష్ట్రాల భాగస్వామ్యంతో వ్యవసాయం కోసం డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రోత్సాహం ప్రధానమంత్రి ప్యాకేజీలో భాగంగా ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకాలుదేశ సమగ్రాభివృద్ధికి జాతీయ సహకార విధానంఆంధ్రప్రదేశ్, బీహార్, ఝార?ండ్, బెంగాల్, ఒడిశా రాష్ట్రాల అభివృద్ధికి పూర్వోదయ పథకం అమలుస్టాంప్ డ్యూటీ పెంచుకునేందుకు రాష్ట్రాలకు అనుమతిఈశాన్య రాష్ట్రాల్లో వందకు పైగా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ శాఖల ఏర్పాటుఏటా లక్ష మంది విద్యార్థులకు ఇ-వోచర్ల ద్వారా మొత్తం రుణంపై 3 శాతం వడ్డీ రాయితీగ్రామీణాభివృద్ధికి రూ. 2.66 లక్షల కోట్లుగ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టిరొయ్యల పెంపకం, మార్కెటింగ్ కోసం ఆర్థిక సహాయం రూ. 26వేల కోట్ల వ్యయంతో రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టులుఅమృత్‌సర్-కోల్‌కతా ఇండస్ట్రియల్ కారిడార్‌లో, బీహార్‌లోని గయాలో పారిశ్రామిక అభివృద్ధికి పూర్తి సహకారం విద్యార్థులకు రూ. 10 లక్షల వరకూ లోన్,



కీలక ప్రకటన చేసిన నిర్మలా సీతారామన్

**కొత్త ట్యాక్స్ విధానంలో పన్ను స్లాబ్‌లు మార్పు**

కొత్త పన్ను విధానం కింద స్టాండర్డ్ డిడక్షన్ పెంపు
రూ. 3 లక్షల నుంచి రూ. 7 లక్షల వరకు 5 శాతం
రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు 10 శాతం
రూ. 10 లక్షల నుంచి రూ. 12 లక్షల వరకు 15 శాతం
రూ. 12 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు 20 శాతం
రూ. 15 లక్షలకు మించి ఆదాయంపై 30 శాతం పన్ను



## 31 వరకు అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను జులై 31 వరకు నిర్వహించాలని బీఏసి నిర్ణయించింది. మొత్తం ఎనిమిది రోజులపాటు సమావేశాలు నిర్వహించేందుకు సమ్మతించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. ఇదిలావుండగా ఈ సమావేశంలో యూనివర్శిటీ బిల్లును తీసుకురానున్నది ప్రభుత్వం.

## బడ్జెట్ లో తెలంగాణ పై కేంద్రం వివక్ష

### సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

- వికసిత్ భారత్ 2047 బడ్జెట్ లో తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరించింది.
- స్వయంగా నేనే మూడుసార్లు ప్రధానిని కలిసి తెలంగాణఅభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరా
- వివక్ష లేని, వివాదాలు లేని సత్సంబంధాలుఉండాలని,అభివృద్ధికి సహకరించాలని కోరాం.

హైదరాబాద్ : రాష్ట్రానికి వచ్చినప్పుడు అభివృద్ధి విషయంలో పెద్దన్నలా వ్యవహరించాలని ప్రధానికి చెప్పాం..వివక్షను తొలగించి నిధులు కేటాయించాలని కోరాంమొత్తం బడ్జెట్ లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు.తెలంగాణ అనే పదాన్ని పలకడానికే కేంద్రం ఇష్టపడటంలేదు.వారి మనసులో ఇంత కక్ష ఉందని తెలంగాణ ప్రజలు అనుకోలేదు.పునర్విభజన చట్టాన్ని ప్రస్తావిస్తూ ఏపీకి కేంద్రం నిధులు కేటాయించింది.. పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణకు నిధులు ఎందుకు కేటాయించలేదు?మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి, రీజనల్ రింగ్ రోడ్డుకు... ఏ విషయంలోనూ తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించలేదు.ఐటీఐఆర్ గురించి ప్రస్తావించలేదు.సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది బోగస్ నినాదంగా మార్చారు.వికసిత్ భారత్ లో తెలంగాణ భాగం కాదని ప్రధాని భావిస్తున్నారు.ఇది వికసిత్ భారత్ బడ్జెట్ కాదు.. ఇది కుర్చీ బచావో బడ్జెట్...బీహార్, ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాల అభివృద్ధికి నిధులు కేటాయించలేదు.ఇంతటి వివక్ష, కక్షపూరిత వైఖరి ఎప్పుడూ చూడలేదు. బీజేపీ కి తెలంగాణ నుంచి ఓట్లు సీట్లు



మాత్రమే కావాలి.. కానీ అభివృద్ధి పట్టదా?బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కిషన్ రెడ్డి, బాధ్యత వహించాలి.కేంద్ర వైఖరికి నిరసనగా కేంద్ర మంత్రివర్గం నుంచి కిషన్ రెడ్డి రాజీనామా చేసి బయటకు రావాలి. తెలంగాణకు ఐఐఎం ఇవ్వం అని కేంద్రం చెప్పినా... కిషన్ రెడ్డి ఎందుకు మంత్రివర్గంలో కొనసాగాలి?ప్రధానిని మేం పెద్దన్నగా భావిస్తే... ఆయన దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు.
కేవలం క్విడ్ ప్రో కో విధానంలో కుర్చీ కాపాడుకునేందుకే ప్రధాని బడ్జెట్ లో ప్రాధాన్యతనిచ్చారు.తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్ లో కాంగ్రెస్ నిరసన తెలుపుతుంది.
విభజన చట్టం కేవలం ఏపీకి మాత్రమే కాదు.. తెలంగాణకూ వర్తిస్తుంది...బడ్జెట్ ను సవరించి బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు ప్రాజెక్టు,

మెట్రో విస్తరణ, మూసీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలి.లేకపోతే బీజేపీకి తెలంగాణలో నూకలు చెల్లినట్లే..కిషన్ రెడ్డి మౌనం, బానిస మనస్తత్వంతో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది.మంత్రి పదవి కోసం తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ వద్ద తాకట్టు పెట్టొద్దు.పోలవరంకు నిధులు ఇచ్చినప్పుడు.. తెలంగాణలో పాలమూరు ఎత్తిపోతలకు ఎందుకు నిధులు ఇవ్వరో కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలి.పార్లమెంట్ లో నిరసనకు బీజేపీ ఎంపీలూ కలిసి రావాలి.తెలంగాణపై మోదీ కక్షపూరిత వైఖరిని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోంది.
దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోంది..ఇది ఇలాగే కొనసాగితే మరో ఉద్యమం తప్పదని కేంద్ర ప్రభుత్వానికి చెబుతున్నాం..

## 2024 బడ్జెట్‌ను ప్రశంసించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ - 2024ను ప్రశంసించారు. 'ఈ బడ్జెట్ సమాజంలోని ప్రతి వర్గాన్ని బలోపేతం చేస్తుంది. ఈ బడ్జెట్ దేశంలోని పేదలు, గ్రామాలు, రైతులను సౌభాగ్యం దిశలో నడిపించనున్నది" అని ఆయన వీడియో సందేశం ద్వారా తెలిపారు.
"గత 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు .
ఈ బడ్జెట్ కొత్త మధ్యతరగతి సాధికారత కోసం. ఈ బడ్జెట్ ద్వారా యువతకు అపరిమిత అవకాశాలు లభిస్తాయి. ఈ బడ్జెట్ నుండి విద్య , నైపుణ్యం కొత్త స్థాయిని పొందుతాయి. ఈ బడ్జెట్ కొత్త మధ్యతరగతికి శక్తిని ఇస్తుంది.
. ఈ బడ్జెట్ మహిళలు, చిన్న వ్యాపారులు, %మీవీజు% లకు సహాయం చేస్తుంది, "అని మోడీ అన్నారు.విద్య , నైపుణ్యానికి బడ్జెట్ కొత్త పీఠం వేస్తుందని ప్రధాని అన్నారు. "ఇది మధ్యతరగతి ప్రజలకు కొత్త బలాన్ని ఇస్తుంది. గిరిజనులు, దళితులు , వెనుకబడిన వారిని బలోపేతం చేసే లక్ష్యంతో ఇది బలమైన పథకాలతో వచ్చింది. ఆర్థిక భాగస్వామ్యానికి భరోసా కల్పించేందుకు ఈ బడ్జెట్ తోడ్పడుతుంది" అని ప్రధాని మోడీ అన్నారు.

## సమతుల్య బడ్జెట్?



హైదరాబాద్ : కేంద్రంలో ఎన్డీయే నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్? నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్? ప్రవేశపెట్టింది. దేశీయ ఉత్పత్తిని పెంపొందించడానికి, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వారికి పన్ను ఆదా ప్రకటించింది. వీధి వ్యాపారుల నుంచి మొదలు రైతులు, పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక మంత్రి నిర్మల బడ్జెట్ ప్రవేశపెట్టారు. సబ్ కే సాథ్ సబ్ కా వికాస్ లో భాగంగా.. -పేదలను శక్తివంతం చేయడం, అన్నదాత ఉత్పాదక సామర్థ్యాలను పెంచేలా కేంద్రం నిర్ణయం తీసుకుంది.

**పేదల కోసం:**

1 కోటి పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాల గృహ అవసరాలను తీర్చడానికి ? 10 లక్షల కోట్ల పెట్టుబడిని కేంద్రం బడ్జెట్? లో ప్రతిపాదించింది.

**యువత కోసం:**

4 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా బడ్జెట్? లో ప్రతిపాదనలు చేసింది.

**అన్నదాతల కోసం**

వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.5 లక్షల కోట్లు బడ్జెట్? లో పెట్టాం.

**మహిళల కోసం**

మహిళలు, బాలికలకు లబ్ధి చేకూర్చే పథకాలకు రూ. 3 లక్షల కోట్ల మేర ప్రతిపాదనలు చేసింది మోదీ సర్కారు.
పన్ను చెల్లింపుదారుల కోసం

## రూ.కోటిన్నర ఇస్తే కేసులో పేరు తొలగిస్తా..

## సీఐ లంచం డిమాండ్

- రియల్టర్‌పై సస్పెండైన సీఐ ఒత్తిడి
- రూ. కోటిన్నర ఇవ్వాలని డిమాండ్
- రూ. 5 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అధికారి




హైదరాబాద్ : తెలంగాణ పోలీసులు దేశంలోనే ది బెస్ట్ అంటూ ప్రభుత్వం చెబుతుంటే.. కొందరు పోలీసులు మాత్రం డిపార్ట్‌మెంట్ పరువు తీస్తున్నారు. తమ చర్యలు, చేష్టలతో పోలీసు శాఖ ప్రతిష్ఠను దిగజారుస్తున్నారు. తాజాగా సస్పెండ్ అయిన ఓ సీఐ రియల్టర్ నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేశారు. ఓ కేసు నుంచి పేరును తొలగించేందుకు గాను కోటిన్నర డబ్బులు కానీ.. రెండు ఫ్లాటు కానీ రాసివ్వాలని ఒత్తిడి తీసుకొచ్చాడు. బాధితుడు కొంత సొమ్ము ముట్టజెప్పగా.. సీఐ ఒత్తడి తట్టుకోలేక అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులు సదరు సస్పెండెడ్ సీఐను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే.. సాయి వెంకట కిశోర్ అనే సీఐ గతంలో సంగారెడ్డిలో విధులు నిర్వహించారు. ఆ సమయంలో అమీన్‌పూర్‌కు చెందిన రియల్టర్ రవి గౌడ్‌పై స్థిరాస్తికి సంబంధించిన ఓ కేసు నమోదైంది. ఆ కేసులో పేరు తొలగిస్తానని, అందుకు బదులుగా రూ. 1.50 కోట్ల డబ్బు.. లేదంటే అమీన్‌పూర్‌లో రెండు ఫ్లాట్లను తనకు రాసివ్వాలని సీఐ లంచం డిమాండ్ చేశాడు. దాంతో రవి గౌడ్ రెండు నెలల కిందట రూ. 10 లక్షలు సీఐ కిశోర్‌కు ఇచ్చాడు. మిగిలిన రూ. 1.40 కోట్లు తొందరగా ఇవ్వాలంటూ ఒత్తిడి చేస్తుండగానే సీఐ కిశోర్‌కు సంగారెడ్డి సీసీఎస్‌కు ట్రాన్స్‌ఫర్ అయింది. అయినప్పటికీ రవి గౌడ్‌ను సీఐ డబ్బుల కోసం వేధిస్తూనే ఉన్నాడు.ఇటీవల ఓ కేసు విషయంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను ఉన్నతాధికారులు సీఐ కిశోర్‌ను సస్పెండ్ చేశారు. అయినా... అతడి వేధింపులు ఆగలేదు. రవి గౌడ్‌పై తన స్నేహితులైన ఇతర సీఐలతో బెదిరింపులకు పాల్పడ్డాడు. దాంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించాడు. ఈ మేరకు నిఘా ఉంచిన ఏసీబీ అధికారులు సోమవారం రూ. 5 లక్షలు ఇస్తానని రవి గౌడ్‌చే ఫోన్ చేయించారు. మియాపూర్‌లోని మయూర్‌మార్గ్ వద్దకు రావాలని చెప్పారు. అక్కడ డబ్బులను తీసుకున్న కిశోర్.. వాటిని లెక్కిస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరు పరచగా.. న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

## ఇంటింటికి తిరిగి జన సర్వే నిర్వహించాలి

- సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి జన సర్వే నిర్వహించాలి
- సీజనల్ వ్యాధుల బారిన పడిన బాధితులకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది అండగా నిలవాలి .
- మంత్రి దామోదర్ రాజనర్సింహాలి .



హైదరాబాద్ : రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాలు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల సిబ్బంది ఇంటింటికి తిరిగి జర సర్వే నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ లను ఆదేశించారు.సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా మలేరియా, డెంగ్యూ లను అరికట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి జర సర్వే నిర్వహించాలని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్యాధికాలను ఆదేశించారు. వైరల్ ఫీవర్ ల నివారణకు అవసరమైన మందులను ఇంటింటికి తిరిగి జన సర్వే నిర్వహించి బాధితులకు అవసరమైన మందులను అందజేయాలని మంత్రి అధికారులను, వైద్య సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన బాధితులకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అండగా నిలవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.

# ఘనంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**– ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 23: భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పార్టీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అంతకు ముందు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. భువనగిరి పార్లమెంటు నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ తాజా మాజీ చైర్మన్ పర్పటకం లక్ష్మారెడ్డి, మాజీ చైర్మెన్ ఆడెపు చంద్రయ్య, కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ ముస్త్యాల కిష్టయ్య, నల్ల పోచమ్మ ఆలయ చైర్మన్ గూడెపు మహేష్, పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తడ్క లింగమూర్తి, పాల లక్ష్మి నారాయణ, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, ముస్త్యాల తారా – యాదగిరి,చెవిటి లింగం,వేచరేణి మాజీ సర్పంచి తాళ్లపల్లి జ్యోతి వెంకట్ గౌడ్,జిల్లా జగన్నాథం,నాయకులు దాసరి శ్రీకాంత్, భూమని బాలరాజు బూడిగే రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం.

**– మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా పధాన ప్రతినిధి జులై 23: మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండలం మల్లంపేట గ్రామానికి చెందిన జఖీరా వేగం కు రెండు లక్షల రూపాయలు, పాపన్నపేట మండలం యూసుఫ్ పేట గ్రామానికి చెందిన దూదేకుల తహిమాకు రెండు లక్షల 50 వేల రూపాయలు, రామాయంపేట మండలం శివాయిపల్లి గ్రామాన్ని కి చెందిన పరుశు రాములకు రెండు లక్షల 50 వేల రూపాయలు, హవెల్ గణపురం మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన నాగమ్మకు రెండు లక్షల రూపాయల ఎల్ఓసి లను ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం మంగళవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అందజేశారు.

# భూములు కొనేటపుడు తస్మా జాగ్రత్త :ఎస్ఐ సిర్గాపూర్



తెలంగాణ కెరటం : సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 23 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలము లో భూములు కొనేటప్పుడు తస్మా జాగ్రత్త ఎక్కడో గుట్టల మీద ఉన్న భూమి నీ,పనికి రాని భూమినీ.ప్రాజెక్టు లో మునిగినా భూములకు ఉన్న పట్టా పాసుబుక్ ద్వారా మధ్యవర్తులు,దళారులు,గ్రామ మనిషి ఒక టీం గా ఎర్పడుతారు.ఎవరైనా కొనడానికి వచ్చినపుడు కొనేవారితో పట్టదారుడు హాస్పిటల్ లో ఉన్నాడు అర్జంట్ గా డబ్బులు అవసరం ఉన్నవి అని నమ్మిస్తారు, తర్వాత రోడ్ పక్కన ఉన్న భూమినీ చూపించి ఇదే భూమి అని ఇదే సర్వే.నంబర్ అని చెప్పుతారు మరియు పక్క భూమి వాళ్ళు కూడా డమ్మి వాళ్ళను ఉంచుతారు,సర్వే కూడా చేస్తున్నట్టు నటిస్తారు.బయట హైదరాబాద్.వివిధ జిల్లాల నుండి కొనడానికి వచ్చినవారిని రోడ్ పక్కనే ఉంది తక్కువకు వస్తుంది అని చెప్పి అంత డమ్మీ వాళ్ళతో మాట్లడిస్తారు మరియు ఓనర్ కి అర్జంట్ ఉంది అని తొందరగా డబ్బులు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తాం అని చెప్పుతారు మరియు ఆ టైమ్ లో ఓనర్ నీ పరిచయం చేయరు కొన్ని డబ్బులు ఓనర్ కి ఇచ్చి పంపించేస్తారు. అది నమ్మి కొనేవారు వాళ్ళు మాయ లో పడి డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకొని తీరా ప్లేస్ మీదకు వెళ్ళేసరికి మాది అని అసలు పట్టదారుడు వస్తాడు. అమ్మిన భూమి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో ఉన్న భూమి లేదా గుట్టల మీద పనికి రాని భూమి ఉంటది. గతం లో సిర్గాపూర్ పీస్ లో కేసు కూడా నమోదు అయింది. సిర్గాపూర్ మండలము లో ఎవరైనా బయటనుంచి భూమి కొనడానికి వస్తె ఫిజికల్ గా ఉన్న భూమి రెవెన్యూ రికార్డు లో.మ్యాప్ లో కరెక్ట్ ఉందా! మధ్యవర్తులను కాకుండా గ్రామం లో వ్యక్తుల ద్వారా తెలుసుకోవాలి, టిపన్ కూడా చెక్ చేసుకోవాలి.చుట్టూ బౌండరీల సర్వే నెంబర్లు కూడా తెలుసుకోవాలి. అన్ని తెలుసుకున్న తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని ఎస్ ఐ డి.వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నాం.

## మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డిని పరామర్శించిన మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 23: మెదక్ మాజీ ఎమ్మెల్యే తీవ్ర అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స పొందుతున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డినీ మెదక్ ఎమ్మెల్సీ శేరిసుభాష్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. శశిధర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన వైద్య పరీక్షలు అందించాలని సుభాష్ రెడ్డి డాక్టర్లను ఆదేశించారు.

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన పల్లె రామచంద్ర గౌడ్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 23: తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ను టీపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ మంగళవారం సెక్రటేరియల్ లో కలవడం జరిగింది. మంగళవారం ఆయన రాష్ట్ర మంత్రిని దామోదర రాజనర్సింహా ను కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన మంత్రికి తెలియజేయడం జరిగిందన్నారు. రామాయంపేట మండలాభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

# రవి ఆకు పై స్వతంత్ర సమరయోధుల చిత్రాలు ఖేడ్



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 23 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో దేశ స్వతంత్ర సమరయోధులు బాలగంగాధర్ తిలక్ చంద్రశేఖర్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని. నారాయణఖేడ్ కు చెందిన చిత్రకారుడు ఖేడ్ వసి రావి.రాగి ఆకుపై ఆ మహారథులు చిత్రాలను మలిచి వారికి నివాళులర్పించారు. మితవాద వైఖరిని వ్యతిరేకించి స్వరాజ్యం నా జన్మ హక్కు అని తిలక్ పేర్కొన్నారని చెప్పారు. 24 ఏళ్ల వయసులో స్వతంత్ర సమర యజ్ఞంలో ధైర్య సాహసాలతో పోరాటం చేసి అవుతయిన చంద్రశేఖర్ ఆజాద్ చిరస్మరణీయుడన్నారు

# ఎంఐఎం పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలి

**– ఎంఐఎం సభ్యత్వ నమోదు ఇంచార్జి సమద్ బిన్ అబ్దాద్**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,23 : రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం పార్టీ జెండా రెపరెపలాడించాలనీ, అందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఎంఐఎం పార్టీ రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో సమద్ బిన్ అబ్దాత్, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ తో కలిసి పర్యటించారు. కోరుట్ల పట్టణంలోని గజం బ్లాంకెట్ హాల్ ఇంఛార్జి సమద్ బిన్ అబ్దత్ ముందుగా కమిటీ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులతో సమావేశం అయ్యారు. అందరి అభిప్రాయ సేకరణ అనంతరం సభ్యత్వ నమోదు పుస్తకాలను పంపిణీ చేశారు. సభ్యత్వ నమోదు కోసం తాత్కాలిక అడ్ హక్ కమిటీని ఎన్నుకున్నారు. సభ్యత్వ నమోదును ప్రారంభించిన అనంతరం సమద్ బిన్ అబ్దాత్ మీడియాతో మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల లో ఎంఐఎం పార్టీ జెండా ఎగురవేయాలి అంటే ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలను తెలుసుకొని నిత్యం ప్రజల్లో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 20స్థానాల్లో పోటీ చేసేందుకు తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ కసరత్తు చేస్తున్నారని చెప్పారు. పార్టీని జగిత్యాల జిల్లాలో సంస్థగతంగా, నిర్మాణపరంగా బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పదునైన మెట్టుగా శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. వివాదాల కతీతంగా, క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా పార్టీ సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని ఆదేశించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు కీలక అంశాలపై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కోరుట్లకు మొట్ట మొదటిసారిగా విచ్చేసిన సమద్ బిన్ అబ్దాద్ కు, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు కోరుట్ల పట్టణ కమిటీ నాయకులు పూలమాలలు వేసి, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు యూనస్ నదీమ్ మెట్పల్లి అధ్యక్షుడు అఖిలుద్దీన్, ప్రధాన కార్యదర్శి అక్రమ పాష, జగిత్యాల కౌన్సిలర్ రజియోద్దీన్, కోరుట్ల నాయకులు అబ్దుల్ రఫీ, నాయకులు రౌఫ్ రహమాన్, చాన్ భాయి, రహీం, మజ్ హర్, వాజిద్, ముశ్తాఖ్, ముజాహిద్, కలీమ్, హఫీజ్, మొహసీన్, షాబద్దీన్, మున్నా, సురేష్, ఖాలీళ్, రైస్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**– పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,23 : శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలని కోరుట్ల సిఐ సురేష్ బాబు అన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం కోరుట్ల పోలీస్ సర్కిల్ పరిధిలోని పలు నేరాల్లో నిందితులుగా ఉండి, రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లు ఉన్న వారికి ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ లో హాజరు కావాలని, లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్న వారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ లో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతాం

**– జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్**



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 23 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ప్రజా పాలన లో పథకాలను ప్రతి ఒక్కరికి అందించేలా మండల అధికారులు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరచాలని నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మండల సంబంధిత అధికారులను మంగళవారం వేల్పూర్ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా విచ్చేసి సందర్శించి పరిశీలించారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఎంతవరకు ఆన్లైన్ చేశారని, జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా స్వయంగా సంబంధిత రిజిస్టర్లను, కంప్యూటర్లను కూడ జిల్లా అదనపు కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. ప్రజా పాలనలో పథకాలు అమలు కాని వారికి, తెలియని వారికి సైతం తెలిసేలా గ్రామాల్లోని కార్యదర్శుల ద్వారా ప్రజా పాలన పథకాలు అందించేలా ప్రచారం చేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన పథకాల దరఖాస్తులను స్వీకరించడంలో, ఆన్లైన్లో దరఖాస్తులను ఆన్లైన్ చేయడంలో, విధుల పట్ల, ప్రభుత్వ పథకాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతామని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మండల పరిషత్ సంబంధిత అధికారులకు హెచ్చరిస్తూ ఆదేశించారు. జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, మండల అభివృద్ధి అధికారిని తిరుమల, ఎం పి ఓ . శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే గొర్రెల కాపరి హత్య...

# హత్య చేసి పాతిపెట్టి పూడ్చి వేసిన వైనం

**– ఐదు రోజుల అనంతరం మృతదేహాన్ని గుర్తించి వెలికి తీసిన పోలీసులు**

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధితాము చేసిన గొర్రెల దొంగతనం గుట్టు బయట పడుతుందని పథకం ప్రకారం గొర్రెల కాపరిని మట్టుపెట్టారు. కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం అడ్డూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి జీర్ల చిన్న మల్లయ్య (52) ను ఈనెల 19న మల్లన్న గుట్ట శివారులో పథకం ప్రకారం మట్టుపెట్టిన విషయం విధితమే .అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు తాము చేసిన గొర్రెల దొంగతనం ఎక్కడ బయట పడుతుందోనని భావించి పథకం ప్రకారం మట్టు పెట్టారు .జీర్ల చిన్న మల్లయ్య అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తితో కలిసి గొర్రెలను మేపేందుకు అడవికి వెళ్లాడు.తిరిగి రాత్రికి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సదాశివ నగర్ పోలీసులను సంప్రదించారు. అప్పటినుంచి సదాశివ నగర్ పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా సిసి కెమెరాలలో లభించిన ఆధారాల మేరకు విచారణ పోలీసులకు గొర్రెల కాపరి జీర్ల చిన్న మల్లయ్య హత్య వెలుగులోకి వచ్చింది.ట్ సోమవారం హత్య విషయం బయటపడటంతో హత్య చేసిన దుండగులను అర్ధరాత్రి అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా జీర్ల చిన్నమల్లయ్యను కట్టెలతో బాది హత్య చేసి మల్లన్న గుట్ట ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కింద తీసిన గుంతలలో మరింత లోతుకు తవ్వి మల్లయ్య శవాన్నీ పూడిచిపెట్టినట్లు పోలీసులకు వెల్లడించారు. మరో వ్యక్తి మల్లయ్య తో కలిసి వెళ్లిన వ్యక్తి ప్రమేయం ఉందా లేదా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు .గొర్రెల దొంగతనానికి అలవాటుపడ్డ జోగు వీరయ్య సుమన్లతో పాటు కందూరి సాయిలు కలిసి బ్రతక పథకం ప్రకారం మల్లయ్యను హత్య చేశారని పోలీసులు భావిస్తున్నారు. మంగళవారం సంఘటన స్థలానికి వెళ్లిన సదాశినగర్ సీఐ సంతోష్ కుమార్సదాశివనగర్ ఎస్సై రాజు తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బందితో కలిసి తాసిల్దార్ గంగాసాగర్ లు కలసి పాతిపెట్టిన శవాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించారు. అదే స్థలంలో ప్రభుత్వ వైద్యుడుని పిలిచి పోస్టుమార్టం నిర్వహించారు. తాము చేసిన దొంగతనం గుట్టు బయటపడకుండా ఉండేందుకు హత్య చేసి ఆపై శవాన్నీ పాతిపెట్టారు. తమకు ఏమీ తెలియనట్లుగా గ్రామంలోనే ఉన్నారు. ఈనెల 19న మల్లయ్యను హత్య చేసి పాతిపెట్టారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం



మర్కల్ గ్రామ సమీపంలోని మల్లన్న గుట్ట ప్రాంతంలో బీర్ల చిన్నమల్లయ్య నుహత్య చేసి గతంలో గుంతలో పాతిపెట్టిన ఉదాంతంతో పాటు రెండు నెలల క్రితం హత్యకు గురైన మల్లయ్య కుమారుడు జీర్ల ప్రవీణ్ ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు .మల్లయ్య తన కొడుకు ఆత్మహత్యకు గొర్రెల దొంగతనానికి పాల్పడిన వారు వేధించడం వల్లే తన కొడుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడని హెూటల్లో మల్లయ్య తన ఆవేదన వ్యక్తం చేసి నా విషయం విదితమే. పోలీసులు హత్యకు సంబంధించిన నిందితులను పోలీసులు విచారిస్తున్నారు. హత్య కేసు నిందితులను బుధవారం విలేకరుల సమావేశం లో వెల్లడిస్తామని పోలీసులు చెప్తున్నారు. మరింత విచారణ చేయాల్సి ఉందని సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఇంకా ఏమైనా హత్యలు దొంగతనాలు అవకాశాలు ఉంటాయని కోణంలో పోలీసులు మరింత లోతుగా విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**– పోతారం పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి**



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 23 : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఉపాధ్యాయులను కోరారు. బెజ్జంకి మండలంలోని పోతారం గ్రామ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మంగళవారం రోజున సందర్శించారు. గత 15 సంవత్సరాల క్రితం విద్యార్థులు లేక మూతపడిన పాఠశాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు పునఃప్రారంభించిన సందర్భంగా విద్యాశాఖ అధికారులను, గ్రామ పంచాయతీ మాజీ కార్యదర్శి జ్యోతిని, మల్టీపర్పస్ వర్కర్ బాబును, గ్రామస్తులను, పిల్లల తల్లిదండ్రులను కలెక్టర్ గారు అభినందించడం జరిగింది. పాఠశాలకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్ కనెక్షన్, మరుగుదొడ్లు, పాఠశాల మైనర్ రిపేర్లు, గేటు నిర్మాణం, ప్రహరీ నిర్మాణం ఫర్నిచర్ ఏర్పాటు కోసం అంచనాలను తయారుచేసి పంపించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలోనే, మీ పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ మహేష్, సెక్యురల్ ఆఫీసర్లు రామస్వామి, రంగనాథ్, ఎంపీడీవో లక్ష్మప్ప, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ విష్ణు, ఎంఎల్ఓ మహతి లక్ష్మి, పంచాయతీరాజ్ శాఖ ఏఈ సమ్మయ్య,, ఎలక్ట్రిసిటీ ఏఈ చాంద్ పాషా, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రేణుక, పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బాబు పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి రహిత జిల్లాగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- 28-07-2024 న జరిగే హాఫ్ మారథాన్ సెకండ్ ఎడిషన్ టీ షర్టును ఆవిష్కరన**

**- గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల ఏర్పడే పర్యవసానాలు వల్ల పాల్గొనే వారికి అవగాహన కల్పించాలి**

**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆరోగ్య, స్వచ్ఛ సిద్దిపేటలో భాగంగా హాఫ్ మారథాన్ సెకండ్ ఎడిషన్ పోటీలు సిద్దిపేట రన్నర్ అసోసియేషన్ సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందని. ఇప్పటికే సిద్దిపేట మరియు వివిధ జిల్లాల యువతి యువకులు ఉద్యోగ ఉపాధ్యాయులు మహిళలు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందనీ. సిద్దిపేట జిల్లాలో చుట్టుపక్కల జిల్లాల మరియు రాష్ట్రంలో ఆసక్తి గల యువతీ యువకులు మరియు ఉత్సాహవంతులు హాఫ్ మారథాన్ రన్నింగ్ పోటీలో పాల్గొనడం జరుగుతుందన్నారు రిజిస్ట్రేషన్ చేసుకుని రన్నింగ్ పాల్గొనే వారందరికీ టీ షర్ట్స్, మరియు మెడల్స్, ఇవ్వడం జరుగుతుందనీ. హాఫ్ మారథాన్ సెకండ్ ఎడిషన్ రన్ ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో అత్యంత అద్భుతంగా పెద్ద పండుగ వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందనీ. ప్రజలు, ప్రజాప్రతినిధులు యువతి యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తుల బాపురెడ్డి, కార్యవర్గ సభ్యులు రాజు, కృష్ణారెడ్డి, విజయ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయం సాధించేలా కార్యకర్తలు సైనికుల్లాగా కృషి చేయాలి

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూలై 23: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం బిజెపి మండల అధ్యక్షులు పుప్పల నరేష్ అధ్యక్షతన బిజెపి పార్టీ మండల సమావేశం నిర్వహించారు. బిజెపి పార్టీ మండల సమావేశంలో అధ్యక్షులు పుప్పల నరేష్ మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాలలో బిజెపి పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా సైనికుల ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు సూచించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి, విడతల వారీగా రుణమాఫీ చేయడం, అంతేకాకుండా రుణాలలో పలు నిబంధనలు విధించడం పట్ల, అంతేకాకుండా రైతు భరోసా పథకాన్ని ఇప్పటివరకు అమలు చేయకపోవడం పట్ల రైతులు, మహిళలకు ఇచ్చిన హామీలను సైతం పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం పట్ల అటు రైతులు ఇటు మహిళలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు సరిగా చేయకుండా, తూతూమంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రైతులు,ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గమనిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను, రైతులను నట్టేట ముంచుతుందని, ఇచ్చిన హామీలపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తూ అమలు అయ్యేలా చూడాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులకు, ప్రజలకు, మహిళలకు వివరిస్తూ, ప్రభుత్వ హామీల పట్ల ఎండగట్టి, వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అధిక సంఖ్యలో



గెలిచేలా ప్రతి ఒక్కరు చేయాలని మండల బిజెపి అధ్యక్షులు పుప్పల నరేష్ కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు భోగ దేవేందర్, లింగాల రామ గౌడ్, వాల్గోట్ శేఖర్, మాజీ ఎంపీటీసీ యామ్మాజీ మురళి గౌడ్, ఒల్లాడపు మోహన్, రాడా మోహన్, పలువురు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు గా పేరు మోపబడిన వారు సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలి: ఎస్ఐ.రవిగౌడ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జులై23) సమాజంలో అందరూ సత్ప్రవర్తనతో మెలగాలని దౌల్తాబాద్ మండల పరిధి లోని రౌడి షీటర్ ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి గౌడ్ మాట్లాడుతు పేరు మోపబడిన వారు సమాజంలో అందరితో స్నేహపూరకంగా మెలగాలి. అసాంఘీక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ. ఎ.ఎస్ఐ. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్ పేదలకు వ్యతిరేకమైన బడ్జెట్

**- సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భాస్కర్**

దుబ్బాక:జూలై23,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలకేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో కేంద్ర బడ్జెట్ పైన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ, మంగళవారం ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతరామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్, కార్పొరేట్ అనుకూల బడ్జెట్ తప్ప మరొకటీ కాదని విమర్శించారు. ఆహార భద్రత ,ప్రజా పంపిణీ వ్యవస్థలో బలోపేతం చేసే దిశగా ఈ బడ్జెట్ లేదని,గత బడ్జెట్ తో పోలిస్తే ఇది పూర్తిగా తగ్గిందని విమర్శించారు. దీనివలన దేశంలో ఆకలి చావులు,దారిద్ర్యం పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. పేద బడుగు ,బలహీన వర్గాల ప్రజలకు పోషకాహార లోపం పెరగడానికి కారణం అవుతుందని విమర్శించారు. గ్రామీణ స్థాయిలో ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకనికి బడ్జెట్లో పూర్తిగా కోతలు పెట్టిందని,దీనివల్ల నిత్యం శ్రమ చేసుకునే కార్మికుల వలసలు పెరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం 44 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టిన ఈ కేంద్ర ప్రభుత్వం ఈసారి 48.21లక్షల కోట్లు కేటాయించిందని 10 శాతం పెరిగిన బడ్జెట్ గతంలో ఉన్న కేటాయింపుల పైన కూడా 10 శాతం పెరగాల్సింది పోయి ఉన్న బడ్జెట్ను తగ్గించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. గతంలో మూడు కోట్ల ఇండ్లు ఆవాస్ యోజన కింద నిర్మిస్తామని ప్రకటించి 55 వేల కోట్లు ప్రకటించి 34 వేల కోట్లు ఖర్చు మాత్రమే చేశారని అది 45 శాతం మాత్రమే ఈసారి కూడా మళ్లీ అదే పరిస్థితి జరుగుతుందని విమర్శించారు. అంగన్వాడీలో పోషకార లోపాన్ని అధిగమించేందుకు గతంలో 21527 కోట్లు కేటాయిస్తే ఈసారి 21200 కోట్లు మాత్రమే కేటాయించడం ఈ పోషకార లోపాన్ని అధిగమించడానికి కాకుండా పోషక లోపంతో బాధపడే ప్రజల సంఖ్య పెంపుదల చేయడానికి దోహదపడుతుందని విమర్శించారు. ముఖ్యంగా విద్యా, వైద్యానికి సంబంధించిన బడ్జెట్ గతంతో పోలుస్తే ఈసారి మరింత తగ్గిందని విద్యకు గతంలో 4.1 శాతం కేటాయించిన బడ్జెట్ను ఈసారి 3.06 శాతానికి తగ్గించిందని విమర్శించారు. వైద్య రంగానికి కూడా విస్మరించిందని విమర్శించారు. ఈ బడ్జెట్ వలన విదేశీ పెట్టుబడుదాలను ఆహ్వానిస్తూ విదేశీ,స్వదేశీ పెట్టుబడుదారుల,లాభాల కోసం బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి తప్ప సాధారణ ప్రజానీకా%శీ% అవసరం



కోసం ఈ బడ్జెట్ కనబడలేదని విమర్శించారు. 2014లో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన ఒక ఉద్యోగం కల్పించలేదని ఈ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఐదేళ్లలో నాలుగు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగ యువతను మరోసారి మోసం చేసే పద్ధతుల బడ్జెట్లో ప్రకటన చేయడం తప్ప మరోటి లేదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రజాసంక్షేమం కోసం సాధారణ ప్రజల సంక్షేమం కోసం రైతుల, శ్రామికుల సంక్షేమం కోసం ఈ బడ్జెట్లో మార్పులు చేయాలని బడ్జెట్ ఆ విధంగా ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేనియెడల భవిష్యత్తులో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బత్తుల రాజు ,ఎండి సాజిద్ ,మల్లేశం, మెరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలి.

**- పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.**

**- బాధితులకు న్యాయం జరుగుతుందని నమ్మకం కలిగించాలి.**

**- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 23: జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి రామాయంపేట సర్కిల్ పరిదిలోని రామాయంపేట, నిజాంపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను సంబందిత ఎస్.ఐ లు ఎస్పీకి వివరించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి కి రామాయంపేట సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ పూల మొక్కను అందజేసిస్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ అక్కడి అధికారులకు పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు,సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు,సిసి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమేస్పందించాలని,అలాగే బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, స్టేషన్ అధికారులు,సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డి.ఎస్.పి.వెంకట్ రెడ్డి,రామాయంపేట సిఐ. వెంకట రాజా గౌడ్ సంబందిత పోలీస్ స్టేషన్ల ఎస్.ఐలు, సింబ్బంది పాల్గొన్నారు.

# రైతు బీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలి ఏడిఏ ఖేడ్



తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 23 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ రైతు బీమా పథకం 2024 - 25 కోసం నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని నారాయణఖేడ్ వ్యవసాయ శాఖ ఏడిఏ నూతన్ కుమార్ కోరారు జూన్ 28 వరకు నూతనంగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు ఆగస్టు 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు రైతులు జిరాక్స్ పత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని నూతన్ కుమార్ తెలిపారు

# మానవ మనుగడకు వృక్షాలు ఎంతగానో ఉపయోగపడతాయి

హుస్నాబాద్, జులై 23 ( తెలంగాణ కెరటం ప్రతినిధి) మానవమనుగడకు వృక్షాలు, మొక్కలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రధానోపాధ్యాయురాలు గట్టు రమాదేవి అన్నారు. మంగళవారం పాఠశాలలో వృక్షారోపణ సప్తాహం నిర్వహించారు. ఆచార్యులతో కలిసి, విద్యార్థులు ఎంతో ఆసక్తితో చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ, వృక్షోరక్షతి రక్షితః అంటూ, వృక్షాలను పెంచడం వలన ఆరోగ్యాన్ని పంచగలుతామని తెలిపారు. వృక్షాల వలన కలుగు ప్రయోజనాలను వివరిస్తూ, వృక్షాలు నేలను స్థిరీకరిస్తాయని, మనకు కావలసిన ఆక్సిజన్ తోపాటు ఫలాలు, పుష్పాలు, పత్రాలు, కలప వృక్షాల ద్వారానే లభిస్తాయన్నారు. వృక్షాలు మనకు నీడను ఇవ్వడంతో పాటు, వాతావరణ సమతుల్యానికి ప్రతీకగా



నిలుస్తున్నాయని అభివర్ణించారు. వృక్షాలు గతం, వర్తమానం, మరియు భవిష్యత్తు మధ్య వారధిగా పనిచేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగ్ ఉపాధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు సుదర్శన్ తోపాటు ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వికలాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాల్సిందే



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 23 వికారాబాద్ భారత వికలాంగుల సంఘం మీడియా కన్వీనర్ బోయిని చెన్నయ్య డిమాండ్ చేసిన వాఖ్యలను సుమోటగా తీసుకొని వికలాంగులకు. బేషరతుగా క్షమాపణ చెప్పేంతవరకు వదిలే ప్రసక్తే లేదు న్యాయం జరిగే వరకు పోరాటం చేయటానికి వెనకడుగు వేసేది లేదు రాష్ట్ర ప్రభుత్వం ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే...

# వసతి గృహ ఆవరణలో వన మహోత్సవం



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 23 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కళాశాల బాలుర వసతి గృహ ఆవరణలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు నారాయణఖేడ్ వసతి గృహ సంక్షేమ అధికారి చంద శ్రీనివాస్ సంయుక్త వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్. వసతి గృహ ఆవరణలో గోతులను తవ్వి వివిధ రకాల మొక్కలను నాటారు. నాటిన మొక్కలను సంరక్షిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు

# నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సైలు

**- తొగుట పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా వి. రవికాంత్ రావు**

**- రాజగోపాల్ పేట ఎస్ఐగా మహమ్మద్ ఆసిఫ్**





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి తొగుట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా ఈరోజు పదవీ బాధ్యతలు చేపట్టిన వి. రవి కాంత్ రావు, మరియు రాజగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా మహమ్మద్ ఆసిఫ్ లు ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ను కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా [redacted]

# అనారోగ్యంతో మృతి చెందిన కొమురయ్య ఘన నివాళి అర్పించిన..టి జి పి ఎ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు..





హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం జమ్మికుంట పట్టణం జూలై 23: జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో గంగారపు కొమురయ్య సోమవారం రాత్రి మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టీజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు వెళ్లి కొమురయ్య మృతదేహానికి పూలవాలవేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా తమ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి దుఃఖంలో ఉన్న వారికి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కోడిపాక కృష్ణమూర్తి గంగార రమేష్ రామ్మూర్తి గంగారం రాజు రామ్ చందర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుడి కుటుంబాన్ని పరామర్శించిన సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య ,



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 23 పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ కులకచర్ల మండల కేంద్రంలోని చిన్న గేట్ దగ్గర సీనియర్ పాత్రికేయులు కీ"శే "బైండ్ల యాదయ్య కొన్ని రోజుల కిందట అకాల మరణం చెందారు వారి కుటుంబ సభ్యులను పరమర్శించి , వారి ఆత్మ ఎక్కడున్నా వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని కోరడం జరిగింది, అంత్యక్రియల రోజున అనువార్య కారణాలవల్ల అందుబాటులో లేమని అన్నారు, అలాగే వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుతూ వారి కుటుంబానికి ఎల్లవేళలా మా సహకారం అందిస్తామని అన్నారు.

అలాగే బి. రామయ్య ,బి. ఎల్లయ్య,%చీ%. ఎల్లయ్య ,డి. బాబు శ్రీనివాస్ బాలకృష్ణ , బాను తదితరులు ఉన్నారు

## స్నేహితుడి కుటుంబాన్ని పరామర్శించిన సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 23 పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ కులకచర్ల మండల కేంద్రంలోని చిన్న గేట్ దగ్గర సీనియర్ పాత్రికేయులు కీ"శే "బైండ్ల యాదయ్య కొన్ని రోజుల కిందట అకాల మరణం చెందారు వారి కుటుంబ సభ్యులను పరమర్శించి , వారి ఆత్మ ఎక్కడున్నా వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని కోరడం జరిగింది, అంత్యక్రియల రోజున అనువార్య కారణాలవల్ల అందుబాటులో లేమని అన్నారు, అలాగే వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుతూ వారి కుటుంబానికి ఎల్లవేళలా మా సహకారం అందిస్తామని అన్నారు. అలాగే బి. రామయ్య ,బి. ఎల్లయ్య, . ఎల్లయ్య ,డి. బాబు , శ్రీనివాస్ , బాలకృష్ణ , బాను తదితరులు ఉన్నారు.

## పిట్లం మండలంలో 9 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీ: ఎంపీడీవో కమలాకర్



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 23 కామారెడ్డి జిల్లా పిట్ల మండలంలోని తొమ్మిది గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారని ఎంపీడీవో కమలాకర్ తెలిపారు. మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 9 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు వేరొక చోటికి బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. వీరి స్థానంలో కొత్తగా వచ్చిన గ్రామపంచాయతీ కార్యదర్శులు పదవి బాధ్యతలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. బదిలీ అయినా గ్రామపంచాయతీ కార్యదర్శులకు శాలువతో సన్మానించినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్లం గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి మరియు మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రమోషన్ పై వచ్చిన హెడ్మాస్టర్ కు సన్మానం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతిరిది జూలై 23: ఎస్ జి టి గా కోనాపూర్ లో పనిచేస్తూ ఇటీవల జరిగిన ప్రమోషన్లలో హెడ్మాస్టర్ గా పదోన్నతి పొంది రామాయంపేట హరిజనవాడ కు వచ్చిన ఐరేని రవీందర్ గౌడ్ కు హరిజనవాడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బైరం రామ్ కుమార్ మాట్లాడుతూ రామాయంపేట వాసి అయిన ప్రధానోపాధ్యాయుడు రామాయంపేట మా స్కూలుకు వచ్చి నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని తన శేష ఉద్యోగాన్ని మా పిల్లల మా పాఠశాలను బాగుపరచాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ధైర్యం రామ్ కుమార్, బైరం శంకర్,పాతూరి రాజు పాఠశాల సిబ్బంది అపర్ణ,కవిత, మమత ఇంకా యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్ :

### - నిధులు తెచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అడుగు పెట్టాలి తెలంగాణ ఎంపీలు: బొడ్ల రాజు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 23 జై జవాన్ జై కిసాన్ రైతును రాజునుచేయాలని సంకల్పంతో భారతదేశంలోఏ రాష్ట్రంలో లేని విధంగా లోటు బడ్జెట్ ఉన్న కూడా తెలంగాణ రాష్ట్రం రైతు రుణమాఫీ చేసి రైతన్నకు చేయూతనిస్తుంటే నేడు కేంద్రం ప్రకటించిన వార్షిక బడ్జెట్లో తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం తెలంగాణ ప్రజల పట్ల కేంద్ర వైఖరి మరో మారు బట్టబయలైందని జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు బోడ్ల రాజు అన్నారు.. 8 మంది %దీజ్రీ% ఎంపీలను గెలిపించి ఢిల్లీకి పంపితే కాళీ సూట్ కేస్ ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందిఅని,, పక్కన ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి బీహార్ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కొన్ని వేల కోట్ల నిధుల వరద ఇవ్వడం మన రాష్ట్రానికి మొండి చేయి చూపించింది అని,గత 10 సంవత్సరాలుగా కేంద్ర బడ్జెట్ విషయంలో తెలంగాణను చిన్నచూపు చూస్తుందిఅని,10 ఏండ్లు అయిన పైసా తీసుకురాని 8 మంది %దీజ్రీ% ఎంపీలు ఆత్మ విమర్శన చేసుకోవాలిఅని బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ,కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వుసే లేదని , హైదరాబాద్ -బెంగళూరు తో కారిడార్ తోపాటు హైదరాబాద్- నాగపూర్ కూడా ప్రకటించేది ఉండే ప్రకటించి ఉంటే ఉత్తర తెలంగాణ బాగుపడుతుండే %దీజ్రీ% ఎంపీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కాదు ముందుకేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినిధులుతీసకొని తర్వాత రాష్ట్రంలో అడుగు పెట్టాలని ఆయన అన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్, బిస్కెట్ ప్యాకెట్లు అందజేత.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 23:లయన్స్ క్లబ్ రామాయంపేట స్నేహ బంధు ఆద్వర్యంలో క్లబ్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, లయన్ ఐరేని రవీందర్ గౌడ్ డిసి అబ్బాయి చిన్ని కృష్ణ గౌడ్ జన్మదిన సందర్భంగా పట్టణం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్దులకు (బాలబాలికలకు) 81వాటర్ బాటిల్స్ బిస్కెట్ ప్యాకెట్స్ రవీందర్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో చిన్ని కృష్ణ గౌడ్, క్లబ్ అధ్యక్షులు సాగర్ ,దీప్ ,చంద్, బాలరాజు, ఉపాధ్యాయురాలు మమత తదితరులు పాల్గొన్నారు.

## 26 సంవత్సరాల భూమి సమస్య పరిష్కారం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 23: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన కొందరు భూమి పంచాయతీ విషయంలో 26 సంవత్సరాలుగా కోర్టు చుట్టూ తిరుగుతూ ఉన్నారని రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా రామాయంపేట పట్టణానికి చెందిన కొందరు వ్యాపారస్తుల, రైతుల భూమి విషయంలో 26 ఏళ్లుగా మెదక్కోర్టుకు తిరుగుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ధరణి రిజిస్ట్రేషన్ కేసు పూర్తి చేయడం జరిగింది అన్నారు. ఈ మేరకు వారికి ధరణి ద్వారా రామాయంపేట తాసిల్దార్ కార్యాలయంలో పట్టా బుక్కులు అందజేయడం జరిగిందన్నారు.

## అందరూ సల్లంగా ఉండాలని కోరిన కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి23 పరిగి పట్టణంలో పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని అందరూ సల్లంగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంపదలతో పాడిపంటలతో మంచిగా ఉండాలి కోరిన కాంగ్రెస్ నాయకులు...

## రైస్ మిల్లులో డిఎస్ఓ ఆకస్మిక తనిఖీ.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 23: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని భద్రకాళి రైస్ మిల్లును జిల్లా డిఎస్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లు రికార్డులను పరిశీలించారు. రైస్ మిల్లులో ధాన్యం కొనుగోలు విలువలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాయకి పిజ్జా స్థానిక తహసిల్దార్ రజనీకుమారి, రామయంపేట ఎస్ ఐ రంజిత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వంతెన మరమత్తు పనులను తక్షణమే చేపట్టాలి: జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23: గాంధారి మండలంలోని చిన్న గుజ్జల్, లొంకతండా వంతెన ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైంది. వంతెన పై ఇరుక్కున్న పొదలతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ మంగళవారం వంతెనను పరిశీలించారు. వంతెనకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వంతెన కోత గురి కావడంతో స్థానికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

## భేషరతుగా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటి డిమాండ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 23 పరిగిఅసెంబ్లీ సమావేశాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి మంగళవారం ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. హైదరాబాద్ లోని అంబేద్కర్ చౌక్ నుంచి అసెంబ్లీ వరకు ఎమ్మెల్యేలతో కలసి పాదయాత్రగా వెళ్లి నిరసన తెలిపిన బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతీ కిరణ్ బూనేటి మాట్లాడుతూరైతులందరికీ రుణమాఫీ అంటూనే కోతలు పెడతారని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యమంటూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.

కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పాల్గొనడం జరిగింది...

## రైతు రుణమాఫీ దేశానికే అదర్శం

### - కురుమ సంఘం మండల అధ్యక్షుడు శేవల్ల రాజయ్య



ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి లకు రైతుల పక్షాన రాజయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 22: కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ దేశానికే ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, కురుమ సంఘం మండల అధ్యక్షుడు శేవల్ల రాజయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఆదేశాల మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీకి సీఎం శ్రీకారం చుట్టి రైతు బాంధవుడిగా నిలిచిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత లక్షలోపు రుణాలను మాఫీ చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమన్నారు. రైతు శ్రేయస్సుయే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

## "ముఖ్యమంత్రి మా పరిగి అభివృద్ధికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించండి"



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 23: ముకుంద నాగేశ్వర్, టీ జేఏసీ చైర్మన్, పరిగి నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల మరియు జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన మంత్రుల చేతగానితనం, అభివృద్ధిపై అవగాహనరాహిత్యం, వ్యక్తిగత స్వార్థం వల్ల దశబ్దాలుగా విద్య, ఉద్యోగ, ఉపాధి, మౌలిక వసతుల కల్పన, పరిశ్రమల ఏర్పాటు లాంటి అభివృద్ధికి దూరంగా ఉంచబడింది కావున ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాం.పరిగి సాగునీటి రంగ అభివృద్ధికి ప్రాణహిత-చేవెళ్ల మరియు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పనులకు బడ్జెట్ లో పూర్తిస్థాయి అత్యధిక నిధులను కేటాయించి పనులు త్వరితగతిన పూర్తగుటకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం పరిగిలో విద్యాభివృద్ధిలో భాగంగా 1) ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలు కూడా మంజూరు చేసి శాశ్వత భవన నిర్మాణాలకు నిధులు కేటాయించగలరని కోరుతున్నాం.2) గత ప్రభుత్వం మంజూరు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల పాఠశాలలు పరిగిలో విద్యారణ్యపురి (తుంకుల గడ్డ)లో గతంలో కేటాయించిన స్థలంలో ఒకే క్యాంపస్లో ఉండునట్లు భవన నిర్మాణాలకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం3) నియోజకవర్గంలోని ఏడు మండల కేంద్రాలలో గల హై స్కూల్స్ ని అధునాతన సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయుటకు నిధులు కేటాయించాలని కోరుతున్నాం4) యువత ఉపాధి కల్పనలో భాగంగా ఉపాధి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని మరియు తెలంగాణ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం.5) ప్రతి మండల కేంద్రంలో బీసీలకు నవోదయ పాఠశాల స్థాయిలో గురుకుల పాఠశాల మరియు గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నిధులుకేటాయించాల్సిందిగా కోరుతున్నాం.6) పరిగి నియోజకవర్గంలో గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయుటకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం7) క్రీడల అభివృద్ధి కొరకు నియోజకవర్గ కేంద్రంలో స్టేడియం నిర్మాణానికి నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాంప్రజలకు అత్యుత్తమమైన వైద్యాన్ని అందించడానికి పరిగి మునిసిపాలిటీలో మరియు కుల్కచర్లలో 100 పడకల సూపర్ స్పెషాలిటీ మరియు ప్రసూతి ఆసుపత్రుల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరుతున్నాము.ప్రజలకు సుపరిపాలన అందించడంలో భాగంగా గతంలో పరిగి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన నూతన చౌడపూర్, మహమ్మదాబాద్ మండలాలలో శాశ్వత ప్రభుత్వ విద్యా, వైద్య, రక్షణ, పరిపాలనా భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం

.అదేవిధగా పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడంతో పాటు నూతన మండలాల ఏర్పాటుకు అవకాశం ఉన్న కంకల్, దిర్సంపల్లి-దాదాపూర్, మరికల్, వెన్నచెడ్ నూతన మండలాల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.రైతు సమస్యల పరిష్కారానికి పరిగిలో 2015 లో శంకుస్థాపన చేసిన రైతు బజార్, 2022లో శంకుస్థాపన చేసిన ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ల భవనాలను పూర్తి చేయుటకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసిన ఉద్యమకారులను ప్రతి మండలంలో ఉద్యమ కాలంలో పోలీస్ స్టేషన్లో ఫైర్ ఉన్నా లేకపోయినా విచారించి కనీసం వంద మందికి తగ్గకుండా ఉద్యమకారులను గుర్తించి మండల కేంద్రంలో 250 గజాలలో తెలంగాణ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చుటకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం. ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తన కొడంగల్ నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న పరిగి నియోజకవర్గ అభివృద్ధికి కూడా కొడంగల్ నియోజకవర్గానికి కేటాయిస్తున్నట్లుగానే నిధులు కేటాయించి పరిగి నియోజకవర్గ అభివృద్ధి బాధ్యతలను కూడా తీసుకోవాలని కోరుతున్నాం.ముకుంద నాగేశ్వర్,

## వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

### - అన్ని వర్గాల ప్రజలకు అండగా మోడీ 3.0 బడ్జెట్

### - ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు



హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి జూలై 23 కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి ఏర్పడ్డాక ఈరోజు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ పై స్పందించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత లక్ష్యంగా పనిచేస్తుందని, దానికి అనుగుణంగా ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా కేంద్ర బడ్జెట్ రూపొందించారని సంపత్ రావు కితాబిచ్చారు. ముఖ్యంగా దేశానికి అన్నం పెట్టే రైతన్నను రాజు చేయాలనే ఉద్దేశంతో, వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలానే లక్ష్యంతో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకరావడానికి బడ్జెట్ లో పెద్దపీట వేయడం జరిగిందని సంతోషించారు. మహిళా సాధికారత దిశగా మహిళలను ప్రోత్సహించడం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపారని, బడ్జెట్ లో మహిళలకు అత్యధిక నిధులు కేటాయించడం దానికి నిదర్శనమని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, మానవ వనరుల అభివృద్ధి, సామాజిక న్యాయం, ఉత్పత్తి సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక వసతులు, పరిశోధన అభివృద్ధి, అత్యధిక సంస్కరణలు, తదితర అనేక విషయాలను పరిధిలోకి తీసుకొని కేంద్ర బడ్జెట్ ను రూపొందించాలని, దీని ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిన ప్రభుత్వంగా చరిత్రలో నిలుస్తుందని సంపత్ రావు అన్నారు. ఈ బడ్జెట్ ను దేశ ప్రజలు సంతోషంగా స్వాగతిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

# అధికారం ఉందని అరాచకాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ శ్రేణులు.

- టేక్మాల్ మండలం షాబాద్ తండా లో పట్టాలున్న గిరిజనులపై దాడి.
- పోలీసులు కండువాలు లేని కార్యకర్తల్లావ్యవహారిస్తున్నారు.
- బిఆర్ఎస్ శ్రేణులపై కేసులు పెడుతామంటూబెదిరిస్తున్నారు
- సర్వే చేసి బాధితులకి న్యాయం చేయాలి.
- దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి విజ్ఞప్తి.
- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.
- మెదక్ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గిరిజనును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే.





తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 23: సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లో అధికారం ఉందని కాంగ్రెస్ శ్రేణులు అరాచకాలకు పాల్పడుతున్నారని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ విమర్శించారు.టేక్మాల్ మండలం షాబాద్ తండా లోని సర్వే నంబర్ 86లో 360 ఎకరాల భూమి ఉందని దింట్లో 150 ఎకరాల్లో పెట్టాలివ్వగా మిగితా భూమిని గిరిజనలు సాగుచేసుకుంటున్నారన్నారు.సాగు చేసుకుంటున్న రైతులపై కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు దౌర్జన్యానికి పాల్పడి గిరిజనులపై దాడి చేశారన్నారు. బాధితులతో కలిసి మంగళవారం మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు.అనంతరం చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ అధికార పార్టీ నేతల దాడిలో గిరిజనులు ప్రాణాపాయ స్థితిలో మెదక్ ప్రభుత్వ హాస్పిటల్ లో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడిలో బుజ్జి,యమున, ప్రమీల లు తీవ్రంగా గాయపడి అవస్థలు పడుతున్నారని ఆరోపించారు.భూమిని అక్రమంగా ఆక్రమించే ప్రయత్నం చేస్తుంటే అడ్డుకున్న వారిపై దాడులకు పాల్పడి హత్యాయత్నం కు పాల్పడటం ఎంత వరకు సమంజసమన్నారు.ఇంత జరిగిన నిందితులపై చర్యలు తీసు కోకుండా బిఆర్ఎస్ శ్రేణులపైనే కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. మంత్రి దామోదర్ అండతో కాంగ్రెస్ శ్రేణులు విర్రవిగుతున్నారని విమర్శించారు అందోల్ నియోజకవర్గం లో పోలీసులు కండువాలు లేని కార్యకర్తల్లా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ శ్రేణులపై కేసులు పెడుతామంటూ పోలీసులు బెదిరిస్తున్నారని విమర్శించారు.భూ తగాదాలుంటే సర్వే చేసి బాధితులకి న్యాయం చేయాల్సింది పోయి అధికార పార్టీకి చెందిన వారికి పోలీసులు సహకరిస్తున్నారని ఆరోపించారు.పోలీసులు వాస్తవ విషయాలు తెలుసుకొని న్యాయం చేయాలనీ అయన కోరారు. అనంతరం మెదక్ జిల్లా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గిరిజన మహిళలను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అయన వెంట టేక్మాల్ ఎంపిపి స్వప్న రవి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల వీరన్న ఎస్సీ, ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు మహేందర్ తోపాటు షాబాద్ తండా గిరిజనలు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన శిక్షణ కలెక్టర్.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ మండల ఎంపీడీవో కార్యాలయాన్ని శిక్షణ కలెక్టరు గరీమా నూరుల్లా ఐఎఎస్ సందర్శించారు. అనంతరం మక్తలో మండలంలో అమలవుతున్న పథకముల గురించి ఎంపీడీవో ఎంపీఓ లతో చర్చించినారు తర్వాత గ్రామపంచాయతీ టేకులపల్లి ని సందర్శించి గ్రామ పంచాయతీలోని రికార్డులను తనిఖీ చేసినారు ప్రాథమిక పాఠశాలను సందర్శించినారు విద్యార్థులతో మాట్లాడి, మొక్కలు నాటడం జరిగినది గ్రామపంచాయతీ జక్లేర్, గుడిగండ్లను కూడా సందర్శించి రికార్డును పరిశీలించి నారు గుడిగండ్ల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం ను సందర్శించి రోగులకు అందుతున్న వైద్యమును గురించి డాక్టర్ తో మాట్లాడే తెలుసుకున్నారు. వారి వెంట ఎంపీడీవో గోవిందరావు ఎంపీఓ రహమతుద్దీన్ పాల్గొన్నారు.

# అరకోర వైద్యంతో రోగుల అవస్థలు.

- ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేశారు.
- సిబ్బందిని మరిచారు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 23): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం చేశారు. కానీ వైద్య ప్రభుత్వం వైద్య సిబ్బందిని కేటాయించడం మరిచారు ఆసుపత్రిలో అరకోర వైద్యంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు అందుతున్న వైద్యం పట్ల రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం వైద్య సిబ్బంది 31 మంది ఉండవలసి ఉండగా కేవలం 17 మంది మాత్రమే ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. రోజువారీగా 200 కు పైగా రోజులు ఆసుపత్రికి వివిధ గ్రామాల నుంచి వస్తున్నారు ఆపరేషన్ థియేటర్, ఎక్రే,ఈసీజీ,కంటి వైద్య పరీక్షలు, ఉన్నప్పటికీ సంబంధిత టెక్నికల్ సిబ్బంది లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఆసుపత్రికి తగిన సిబ్బందిని కేటాయించాలని, ఆసుపత్రికి వచ్చే గ్రామాల ప్రజల కోరుతున్నారు.

# ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడుపరిష్కరించాలి.

## తిమ్మాజిపేట రుణమాఫీ పరిష్కార కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్.






తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 23): నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం లో జిల్లా కలెక్టర్ అకస్మిక తనిఖీలు, రుణమాఫీ పరిష్కార కేంద్రం సందర్శన,ప్రజా పాలన కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ ఆకస్మికంగా పరిశీలించారు. బ్యాంకులో రుణమాఫీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, తిమ్మాజిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కార్యాలయంలోని ప్రజా పాలన దరఖాస్తుల దారులు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పొందేందుకు లబ్ధిదారుల దరఖాస్తుల సవరణ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాపాలన దరఖాస్తులలో తప్పులు దొర్లిన అర్హులైన లబ్ధిదారులను అసౌకర్యాలకు గురి చేయకుండా తప్పులను సరిచేసి ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సవరణ కేంద్రం వద్ద లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలకు పరిష్కారం కాకుంటే నేరుగా తనను కలవచ్చని కలెక్టర్ లబ్ధిదారులకు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీడీవోను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తిమ్మాజీపేట రైతు వేదికలో కొనసాగుతున్న రుణమాఫీ సమస్యల పరిష్కార కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడికి వచ్చిన రైతులకు రుణమాఫీ ఎందుకు జరగలేదో వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు కారణాలను రైతులకు వివరించి రుణమాఫీ డబ్బులు వెంటనే ఆ రైతుల అకౌంట్లో జమ అయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు మండలంలో లక్ష లోపు మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, ఇంకా ఎంతమందికి జరగాల్సి ఉందని, ఎందుకు జరగలేదు రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. నేరెళ్లపల్లి నుండి వచ్చిన శాంతమ్మ తన భర్త శ్రీను ఇటీవలే మరణించాడని, తమకు రైతు బీమా డబ్బులు రాలేదని కలెక్టర్ కు తెలిపింది. అందుకు కలెక్టర్ వెంటనే స్పందించి వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. డెత్ సర్టిఫికేట్ అందలేదని అందిన వెంబడి రైతు బీమా డబ్బులు జమ అయ్యేలా చేస్తానన్నారు ఏదైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతు బీమా డబ్బులు ఎవరైనా రైతులు మరణిస్తే వెంటనే సంబంధిత రైతులకు డబ్బులు చేరేలా కావలసిన చర్యలు చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో జరుగుతున్న రుణమాఫీ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి బ్యాంకులో రైతు ఖాతాలో జమవుతున్న రైతు రుణమాఫీ ప్రక్రియను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్యాంకు సిబ్బంది చూడాలని తెలిపారు.తిమ్మాజిపేట యూనియన్ బ్యాంకు నందు గుమ్మకొండ గ్రామం నుండి వచ్చిన రాజుతో కలెక్టర్ మాట్లాడారు. రుణమాఫీ రైతు ఖాతాలో ఎంత జమ అయిందో పరిశీలించారు. ఖాతాలో రూ. 72,000 రైతు రుణమాఫీ క్రింద జమ అయినవని రైతు కలెక్టర్ కు తెలిపారు. చేగుంట గ్రామానికి చెందిన రైతు వెంకటయ్యకు రూ .40,837 రుణమాఫీ కింద లోన్ తీసుకోనగా ప్రభుత్వం పూర్తిగా రుణమాఫీ చేసిందని కలెక్టర్ కు వివరించారు.చింతగట్టు తాండా గ్రామానికి చెందిన మహిళా రైతు రుణమాఫీ ద్వారా వచ్చిన డబ్బులను బ్యాంకులో ఉన్న అప్పును మొత్తం చెల్లించి తన భూమి పాస్ బుక్కు లను రిటర్న్ తీసుకున్నట్లు కలెక్టర్ కు తెలిపారు. నిబంధనలు ప్రకారం అ రుణమాఫీ ప్రక్రియను బ్యాంకర్లు నిర్వహించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిరోజు 200 మంది రైతులకు రుణమాఫీ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు బ్యాంక్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు.ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలనితాహసిల్దారును ఆదేశించారు. ఇప్పటివరకు పరిష్కరించిన ధరణి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట తిమ్మాజీపేట తాహసిల్దార్, జీకే మోహన్, ఎంపీడీవో లక్ష్మీదేవి, మండల వ్యవసాయ అధికారి కమలేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ కోసం అన్ని వేళలా అందుబాటులో ఉంటాం....

- పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



తెలంగాణ కెరటం జులై 23 కాగజ్ నగర్ : వర్షాకాలంలో ప్రజల రక్షణ కొరకు అన్ని వేళల అందుబాటులో ఉంటామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని నౌగాంబస్తిలో గత 4 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లను కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి కాసబోయిన సురేష్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి తో పాటు ప్రజల సంక్షేమం కోసం అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజల రక్షణ కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇండ్ల పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, బాధితులకు సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి గదులు, పాఠశాల ఆవరణ, పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలం కావడంతో విద్యార్థుల ఆరోగ్య స్థితిగతుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని తెలిపారు. విద్యార్థులకు త్రాగునీరు, ఆహారం అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలి

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి పిలుపు

హుస్నాబాద్, జులై 23 ( తెలంగాణ కెరటం ప్రతినిధి ): నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లాలోని కోహెడ, బెజ్జంకి మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. కోహెడ మండలంలోని సోమారంపల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి, ప్రాథమిక పాఠశాల ప్రహరిగోడ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో, విద్యాబోధన జరుగుతోందని, అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని సూచించారు. కోహెడ మండలం శనిగరం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, అంగన్వాడి, మండల పరిషత్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఉన్నత పాఠశాలలోని వసతులను పరిశీలించారు. పదవ తరగతి క్లాస్ రూమ్ లో విద్యార్థులతో ముచ్చటించారు. కలెక్టర్ వెళ్ళిన సమయంలో ఇంగ్లీష్ పీరియడ్ జరుగుతుండడంతో వారికి ఇంగ్లీష్ భాషలో గల పరిజ్ఞానాన్ని పరిశీలించారు. భాష ఏదైనా పర్ఫెక్ట్ గా రావాలంటే తప్పకుండా రోజు మాట్లాడాలని అన్నారు. లైబ్రరీలో ఉన్న గ్రామర్ పుస్తకాలను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో మరుగుదొడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తయినా, బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ వాటికి తాళం వేసుకున్నారని పాఠశాల హెచ్ఎం సరళ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వారితో మాట్లాడి తెరిపిస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు. అంగన్వాడి కేంద్రంలో శ్రీ హర్షిని అనే చిన్నారితో అక్షరాలు దిద్దించారు. చిన్నారులు ఉత్సాహంగా ఏబిసిడిలు చెప్పడం రాయడం, చిన్న చిన్న పదాలు చెప్పడంతో కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారులకు బాలామృతం, కోడిగుడ్లు ఇతర పౌష్టికాహారం తరచుగా అందించాలని, ప్రతి నెల ఎత్తు, బరువు కొలవాలని అంగన్వాడీ టీచర్ కు సూచించారు. కిచెన్ షెడ్ ను పరిశీలించి వర్షం వస్తే ఇబ్బందిగా ఉందని కిచన్ షెడ్ ముందు ఓపెన్ రేకుల షెడ్ నిర్మించాలని పంచాయతీ రాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థుల ఇంగ్లీష్ రీడింగ్ పరిశీలించారు. పాఠశాల ముందు పాత బిల్డింగ్ ఉన్నది దానితో ఇబ్బంది కలిగిస్తుందని హెచ్ఎం కన్యాకుమారి జిల్లా కలెక్టర్ తెలుపగా ఆ పాత భవనంను కూల్చివేయాలని పంచాయతీ రాజ్ ఇఇని ఆదేశించారు. సోమారంపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థుల హాజరు సరిగా లేకపోవడాన్ని గమనించారు. కారణమేమిటని ఉపాధ్యాయుడు కుమారస్వామిని ప్రశ్నించారు.

గ్రామంలో 15 మంది ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థులు ఉన్నప్పటికీ వారి తల్లిదండ్రులను మోటివేట్ చేసినప్పటికీ, ప్రైవేట్ స్కూలుకు పంపిస్తున్నారని ఉపాధ్యాయుడు తెలుపగా, గ్రామంలోని పెద్ద మనుషులు మరియు తల్లిదండ్రులతో మాట్లాడి గవర్నమెంట్ స్కూల్ కి విద్యార్థులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కాంప్లెక్స్ హెచ్ఎం. మహమూద్ మరియు విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రానికి, భవనం లేకపోవడంతో ప్రాథమిక పాఠశాల భవనంలోనే నడిపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ అంగన్వాడి భవన నిర్మాణానికి మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు లేక గత 15 సంవత్సరాలుగా మూతపడిన బెజ్జంకి మండలం పోతారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ విద్యా సంవత్సరంలో విద్యాశాఖ అధికారులు, విద్యార్థులను చేర్పించగా, ఆ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, అధికారులను, గ్రామస్తులను అభినందించారు. పాఠశాలకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్ కనెక్షన్, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ గెట్, పాఠశాలకు అవసరమైన రిపేర్లు, ఫర్నిచర్ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మండల అధికారి మహతి లక్ష్మి, విద్యాశాఖ సెక్టార్ల అధికారులు రామస్వామి, రంగనాథ్, కమ్యూనిటీ నోబలైజర్ పద్మయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకటవ వార్డులో డ్రైనేజీలు లేక అవస్థలు పడుతున్న ప్రజలు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23: బిబిపేట మండలం పట్టించుకోని పరిశుభ్రత ఉంచాలని. కోరడం జరిగింది. కామారెడ్డి జిల్లా బిబి పేట మండల కేంద్రంలో గల, ఎస్సీ కాలనీ ఒకటో వార్డులో, ప్రజలుడ్రైనేజీ లేక నానా అవస్థలు పడుతున్నారు. మురికి కాలువల నీరు, మరియు వర్షపు నీరు, ఒక చెరువు లాగా తయారై, భయంకరమైన దోమలతో, పందుల స్వే రియా విహారంతో, నానా అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు గ్రామపంచాయతీ సిబ్బందికి విన్నవించిన ఇంతవరకు స్పందించలేదని వారన్నారు. ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్ ,ఈవో, చొరవ తీసుకొని ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# తోటి మిత్రుడికి ఆర్థిక సహాయం అందజేసిన 1994-1995 పూర్వ విద్యార్థులు



తెలంగాణ కెరటం గజ్వేల్ డివిజన్ ప్రతినిధి జూలై 23, సిద్దిపేట జిల్లా,ప్రజ్ఞాపూర్ లో కలసి చదువుకున్న తోటి మిత్రుడైన బింగి నర్సింలు వాళ్ళ కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితి బాగాలేనందున,నర్సింలుతో పాటు చదువుకున్న ఎస్ ఎస్ సి 1994-1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలసి నర్సింలు కూతురు పేరు మీద 33 వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాసిట్ చేసి,మానవత్వం చాటుకున్నారు.అనంతరం నర్సింలు కుటుంబానికి బాండు అందించారు.

వారు మాట్లాడుతూ 1994-1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరం కలసి ఈ సహాయం చేయడం జరిగిందని అన్నారు.ఆ దేవుడు ఇచ్చిన దాంట్లో ఎంతో కొంత ఆపదలో ఉన్న వాళ్లకు సహాయం చేయడం వలన మనసుకి ఎంతో ఆనందం,సంతృప్తి,కల్గుతుందని,అందరు బాగుండాలి అందులో మనముండాలి అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పి.నరేష్ గౌడ్,డి.బిక్షపతి,కే.ఉప్పలయ్య,కే.చిన్న ఉప్పలయ్య ,ఎండి.జాహంగీర్, దువ్వల బిక్షపతి యాదవ్,యాదగిరి, బింగి రవి, పర్శరాములు,పి.రాజు,తదితరులు ఉన్నారు.

# రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీ





తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 23కామారెడ్డి జిల్లా పిట్లం మండలం పెద్ద రాంపూర్ గ్రామంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలత తెలిపారు. బదిలీ పై వెళ్లిన వేద ప్రకాష్ , మరియు ప్రమోషన్ పై వెళ్లిన ప్రసన్న, కృష్ణ గౌడ్ ఉపాధ్యాయుల ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు సిబ్బంది, విద్యార్థులు సన్మాన సభ ఏర్పాటు చేసి ఘనంగా శాలువా, పూల మాలతో, జ్ఞాపికలతో సత్కరించి వీడ్కోలు పలికారు.. ఈ సందర్భంగా రాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీలత మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధి నిర్వహణలో పాఠశాలలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది బదిలీ, ప్రమోషన్ పై వేరే పాఠశాలకు వెళ్లడం అభినందనీయమని గురువుల యొక్క గౌరవాన్ని మరింత పెంపొందే దిశగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా మార్చే దిశగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్ ఎఫ్ ఎల్ నార్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది విట్టల్, సాయిబాబా, నబి, బుచ్చయ్య, పోతన, నీలిమ, రాజు, పి ఈ టి మల్లేష్, సి ఆర్ పి గోపాల్ సింగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల సందడిలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్ ముదిరాజ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 23 పరిగి పట్టణంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల సందర్భంగా నిర్వహిస్తున్న తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి కౌన్సిలర్లు తంగేడి పల్లి వెంకటేష్ వారాల రవి మాజీ ఎంపిటిసి నరసింహులు దుంపల్లి వెంకటేష్ గారు దుర్గేష్ ఆంజనేయులు గంగపుత్ర సంఘం యువకులు...



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగిపోతుంది 32: ఈరోజు పరిగి అడ్వకేట్ బార్ అసోసియేషన్ లో అధ్యక్షుడు . శ్రీనివాస్ యాదవ్, జనరల్ సెక్రెటరీ %వీ%. భక్త కుమార్,ట్రెజరర్ అలీమోదీన్,స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీ రాజేందర్ గౌడ్, ఆధ్వర్యంలో కొత్త చట్టాల సవరణకు సంబంధించిన క్రిమినల్ మేజర్ యాక్ట్ బుక్స్ రాపోల్ భాస్కర్ హైకోర్టు న్యాయవాది, స్వర్గస్తులైన వారి మాతృమూర్తి రాపోల్ రాములమ్మ జ్ఞాపకార్థం జూనియర్ న్యాయవాదులకు, సీనియర్ న్యాయవాదుల చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. బుక్స్ ఇవ్వడం వల్ల రాపోల్ భాస్కర్ న్యాయవాదికి, పరిగి న్యాయవాదులుకృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా నూతనంగా నియమితులైనటువంటి గోపాల్ కి, మరియు నూతనంగా నియమితులైనటువంటి బలముకుందాం కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు లింగం, దామదర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, వెంకట్రాములు, ఇబ్రహీం ఖాన్,ఆనంద్ గౌడ్, వెంకట్ రెడ్డి, నరేందర్ యాదవ్,రామచంద్రయ్య, పలువురు న్యాయవాదులు పాల్గొనడం జరిగింది..

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి,

**- ఇంటిగ్రేటెడ్ ఆదర్శ పాఠశాల నిర్మాణానికి అనువైన స్థలాన్ని సేకరణను సేకరించాలి.**

**- జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్.**

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 23): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ లో ఉపాధ్యాయులకు సూచించారు.మంగళవారం బిజినపల్లి మండల కేంద్రంలోని సంత బజార్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి ఐదో తరగతి విద్యార్థుల గణితంలో తీసివేతలు, బాగాహారం సామర్థ్యాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఉపాధ్యాయుల హాజరు గురించి వాకబు చేశారు. తరగతి గదులను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న బోధనా తీరును పరిశీలించారు. ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాకుండా విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు అందించడం జరుగుతోందని గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, ఏకాగ్రతతో చక్కగా చదువుకుని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.విద్యార్థుల సామర్థ్యాలపై సంతృప్తిని వ్యక్తం చేశారు.పాఠశాలలోని అన్ని గదులను కలెక్టర్ పరిశీలించి, వర్షానికి గదుల్లోకి నీరు కారుతుండడం గమనించి, అందుకు కావలసిన ఏర్పాట్లను చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల వంటగది నిర్మాణాన్ని చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుత వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా 9.5 లక్షల రూపాయలతో పాఠశాలకు కావలసిన నిర్మాణ పనులు, రిపేర్లను పూర్తి చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని పాఠశాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పై అంతస్తులో ఉన్న తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదుల్లో వర్షపు నీరు కురవకుండా తగిన మరమ్మత్తులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బిజినపల్లి మండలంలోని మంగనూరు శివారు ప్రాంతమైన చేగుంట స్టేజి దగ్గర నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన సర్వేనెంబర్ 801 లో ఉన్న ఆదర్శ పాఠశాల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని పరిశీలించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధికి చెందిన ఇంటిగ్రేటెడ్ ఆదర్శ పాఠశాల నిర్మాణానికి 20 ఎకరాల స్థలం కావాలని, సువిశాలమైన క్రీడా ప్రాంగణం విశాలమైన తరగతి గదులు, ఉపాధ్యాయుల వసతి గృహాలు తదితర నిర్మాణాలతో సువిశాల ప్రాంగణం ఉండేలా ప్రభుత్వ భూమి చూడాలని కలెక్టర్ తాహసిల్దార్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ ఆదర్శ పాఠశాలకు





అనువైన స్థలాన్ని పరిశీలించాలని ఆర్డీవోను ఫోన్ ద్వారా ఆదేశించారు.కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి రమాదేవి, బిజినపల్లి తహసిల్దార్ శ్రీరాములు ఈఈపిఆర్ తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు

**- వైద్యుల పై కలెక్టర్ సీరియస్**



గర్భిణులకు నెల నెలా పరీక్షల కోసం అడిగి తెలుసుకుంటున్న పాలనాధికారీ



స్టార్ రూమ్ చెక్ చేస్తున్న కలెక్టర్

తెలంగాణ కెరటం, జులై 23 రెబ్బెన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి మంగళ వారం జిల్లా పాలనాదికారి వెంకటేష్ దొత్రే జిల్లా వైద్యాధికారి తుకారాం భట్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించలన్నారు. ఆస్పత్రికి వచ్చిన గర్భిణులను వివరాలు అడిగి తెలుసు కున్నారు.అనంతరం ఆస్పత్రి స్టోర్ రూమ్ పరిశీలించి, రికార్డులు తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణీలకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి అవసర మైన సూచనలు సలహాలు చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్రిటికల్ గా ఉన్న కేసులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలేహా తప్ప ప్రైవేట్ ఆసుపత్రికి పంపించ కూడదని సూచించారు. ఆసు పత్రి వైద్యుడు మంచిర్యాల ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళమని రోగులకు సూచించగా వైద్యుడి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు అందినప్పుడే నిజమైన సంక్షేమం సాధ్య మవుతుందన్నారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# మక్తల్ లో భవసార్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి . మక్తల్ భావాసర్ సమాజ్ తరపున 44వ ఆషాడ వనమోత్సవ బోనాల పండుగ ఘనంగా నిర్వ హించారు ఈ కార్యక్రమానికి భవసార్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ జైతనె మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య పాల్గొన్నారు ఈ బోనాల పండుగకి భావాసర్ సమాజ్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం నుండి శ్రీ భవాని మాత దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు భవాని మాత దేవాలయంలో తెల్లవారుజామున 6 గంటలకు అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ఈ కార్యక్రమంలో పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో బోనాలు ఎత్తుకొని మక్తల్ పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మక్తల్ భావాసర్ క్షత్రియ సమాజ్ ప్రెసిడెంట్ బొడికే సత్యనారాయణ మాట్లాడుతూ.... ఈ బోనాల ఉత్సవము మా పూర్వీకులు గత 44 సంవత్సరాలుగా చేయడం జరిగిందని ప్రతి సంవత్సరం ఆషాడం మాసంలో పౌర్ణమి తర్వాత మొదటి మంగళవారం నాడు ఉదయము ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఈ శోభాయాత్ర లో భాగంగా భవాని మాత విగ్రహానికి ప్రత్యేక పూజ చేసి మక్తల్ పుర విధుల గుండా శోభయాత్ర శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాల నుండి భావసర్ క్షత్రియ సమాజ్ ఆషాడ మాసంలో భవానీ మాతలకు ప్రత్యేక ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు రంగరేజ్ (దర్జీ ) గా పిలువబడే మేము ఎంతో వెనుకబడి ఉన్నామని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మా కులస్తులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.. ఇప్పటికన్నా మమ్మల్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వాం ఆదుకోవాలని ఆయన కోరారు..... అలాగే మాజీ గౌరవధ్యక్షులు బోడికే రామకృష్ణ రావు మాట్లాడుతూ.. మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కి కోరుతూ మక్తల్ పట్టణంలోని దాదాపు 100 ఇళ్లు ఉన్న మేము వాటిలో చాలామంది పేదవాళ్లు ఉండడం వలన అలాగే చాలామంది ఇప్పటికి కూడా కులవృత్తిని చేసుకుంటూ జీవనోపాధి చేస్తున్నారు కాబట్టి ఆ కుటుంబాలని గుర్తించి కుట్టు మిషన్లు పంపిణీ చేయాలంటూ కోరారు అలాగే చాలామంది కూడా ఇల్లు లేకపోవడం తో చాలామంది కుటుంబ సభ్యులు కిరాయి ఇళ్లలో మట్టి ఇంటిలో జీవిస్తున్నారంటూ ఆయన తెలిపారు అలాంటి కుటుంబాలను గుర్తించి వాళ్లకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ జైతనె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో భావాసర్ కుటుంబాలు లక్షల మంది పేదవాలుగా ఇప్పటికి కూడా జీవిస్తున్నారు వాళ్లను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందజేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమానికి బావ సార్ క్షత్రియ సమాజ్ సెక్రటరీ రంగ్ధల్ జీవన్ రావు కోశాధికారి నౌలే ఆనంద్ వైస్ ప్రెసిడెంట్ గా క్షీరసాగర్ నారాయణరావు బోడికే శివాజీ రావు జాయింట్ సెక్రెటరీ గా పట్కే శోభన్ బాబు.సులకే నరసింహారావు. యువ పరిషత్ బోడికే అంబదాస్ రావు. నీంకర్ శ్రీనివాసరావు మహేంద్ర కార్ రాజేష్ బోడికే దామోదర్ మహేంద్ర కార్ అక్షయ్ బోడికే రాహుల్ చౌద్రి రాము. పాల్గొన్నారు అలాగే మహిళా కమిటీ ప్రెసిడెంట్ నౌలే రంజన. వైస్ ప్రెసిడెంట్ గా మహేంద్ర కార్ విజయలక్ష్మి. సెక్రటరీగా నౌలే అనసూయ. జాయింట్ సెక్రెటరీగా నింకార్ మాధురి. కోశాధికారిగా బోడికే సరిత. బోడికే రేణుక బాయి డగే విజయలక్ష్మి పట్కే లక్ష్మీబాయి లి రంగ్ధల్ గాయత్రి బి.లక్ష్మీబాయి పాల్గొన్నారు

# ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ధన్వాడ పోలీసులు




తెలంగాణ కెరటం. నారాయణపేట ప్రతినిధి: మంగళవారం ఉదయం ధన్వాడ టౌన్ లో ప్రజలకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మొదలగు సామాజిక విషయాలపై ప్రజలకు ధన్వాడ పోలీసుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీని అదనుగా చూసుకొని కొంత మంది సైబర్ నేరగాళ్లు ప్రజలకు వివిధ బ్యాంకుల లోగోలను వాట్సఅప్ చేస్తూ వివరాలు అడుగుతున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సెల్ఫోన్లో ఎలాంటి లింక్స్ వచ్చిన ఓపెన్ చేయరాదని బ్యాంకు రుణామాఫీ కి సంబంధించి ఎలాంటి విషయాలు తెలుసుకోవాలన్న డైరెక్ట్ బ్యాంకుకు వెళ్లి కనుకోవాలని వాటికి సంబంధించి అపరిచిత వ్యక్తులు కాల్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లో వారికి సమాచారం ఇవ్వరాదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే యువత మత్తు పదార్థాలు అయినా గంజాయి, డ్రగ్స్, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, వాహనదారులు హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదు, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ తిరుపతి, వెంకటరమణ, హెూంగార్డ్ రాజు, ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# 75 వ వనమహోత్సవంలో బాగంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23: కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గాంధారి గ్రామ పరిధిలో గల మార్కండేయ గుడి ప్రాంగణంలో "ఎక్ పేడ్ మా కే నామ్" అనే కేంద్ర ప్రభుత్వ నినాదంతో కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ , ఎల్లారెడ్డి ఆర్డిఓ ప్రభాకర్ , ఎఫ్డిఓ బాన్స్వాడ పి. సాగర్ , గాంధారి ఎమ్మార్వో, సతీష్ , గాంధారి ఎంపీడీవో రాజేశ్వర్, గాంధారి అటవిక్షేత్ర సిబ్బంది ఆద్వర్యంలో వేయి మొక్కలు నాటడం జరిగింది.

# గాంధారి కస్తూరిబా పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23: గాంధారి మండల కేంద్రంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సుడిగాలి పర్యటన చేపట్టారు. మండల కేంద్రంలోని మండల సమైక్య ఆధ్వర్యంలో నడుస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. పారిశుద్ధ పనులను చూశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ చందర్ డాక్టర్ విజయలక్ష్మి పర్యవేక్షకుడు సంగీత్ కుమార్ డిపిఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి మండలంలో గౌరవ జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23: 1.ముందుగా గాంధారి గ్రామ పంచాయతీ ఐకేపీ భవనం లో స్కూల్ యూనిఫాం లను స్టిచింగ్ పరిశీలించడం జరిగింది. 2.గాంధారి లోని బస్టాండ్ కి దగ్గరలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసే క్యాంటింగ్ ను పరిశీలించడం జరిగింది. 3.బస్ స్టాండ్ ఆవరణ లో శానిటేషన్ ను పరిశీలించడం జరిగింది. బస్టాండ్ యొక్క శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు చేయించాలని డి ఎం కామారెడ్డి కి మరియు పంచాయతీ కార్యదర్శి కి చెప్పడం జరిగింది. 4.గాంధారి రోడ్డు కు మధ్యలో మొక్కలు నాటాలని పంచాయతీ కార్యదర్శి కి చెప్పడం జరిగింది.అదే విధంగ గ్రామంలో శానిటేషన్ పనులు చూసుకోవాలని చెప్పడం జరిగింది. 5.గాంధారి పిహెచ్ సి ని సందర్శించి హాస్పిటల్ లో అన్ని రికార్డులు చూసి అందరూ స్టాఫ్ తో మాట్లాడటం జరిగింది. తదనంతరం హాస్పిటల్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని చెప్పడం జరిగింది. 6.వన్మహోత్సవం లో భాగంగా మండలం లోని మార్కండేయ టెంపుల్ దగ్గర మొక్కలు నాటడం జరిగింది. 7. లొంక తండ గ్రామంలో వాగు బ్రిడ్జి కూలిపోవడం జరిగింది.దానికి పూడిక తీత



మరియు మరమత్తులు చెప్పించాలని దానికి 50000/- రూపాయలు ఖర్చులకు ఇస్తామని,దానికి సంబంధించిన పనులు చెప్పించాలని ఎంపీడీవో కి మరియు పి ఆర్ ఏ ఈ కి చెప్పడం జరిగింది. 8. తరువాత గాంధారి లోని జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్ నీ సందర్శించడం జరిగింది. మధ్యహ్న భోజనం పరిశీలించడం జరిగింది. వంటశాల గది శుభ్రంగా లేనందున మధ్యన భోజనం వండే వారి మీద కోపం కావడం జరిగింది.ఇంకోసారి అలా జరుగకుండా చూసుకోవాలని సేక్షన్ వారి మీద కూడా కోపం కావడం జరిగింది. 9. లాస్ట్ కి మండలం లోని కేజీవీబీ స్కూల్ లోని మధ్యాహ్న భోజనం పరిశీలించి స్కూల్ పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది.ఇందులో గౌరవ జిల్లా సీఈఓ , ఆర్డిఓ ఎల్లారెడ్డి , డి ఎల్ పి ఓ ఎల్లారెడ్డి ఎంపీడీవో గాంధారి , ఎమ్మార్వో ,ఐసీడీఎస్ సిడిపిఓ , పి ఆర్ ఏ ఈ గాంధారి,ఐకేపీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది

# “ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ ల అవగాహన

**- మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం మరియు చట్ట ప్రకారం నేరంలి**
**- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలిలి**
**- రోడ్డు ,ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి**
**- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ**

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలవిద్యార్థి విద్యార్థులకు విద్యార్థి దశలోనే ట్రాఫిక్ నిబంధనల గురించి తెలియపరచడం ,మైనర్ డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. మరియు కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్ ఎలా ఉంటాయి, ఎలా పాటించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్స్ చూపిస్తూ అవగాహన కల్పించారు. ఒక మనిషిని సిపిఆర్ చేసి ఎలా బతికించవచ్చు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు యాక్సిడెంట్ జరిగినప్పుడు ప్రథమ చికిత్స ఎలా చేయాలి ప్రాణాలు ఎలా కాపాడుకోవాలి ఎవరైనా వ్యక్తులు అపస్మారక స్థితికి పోతే సిపిఆర్ చేసి ఎలా బతికించవచ్చు తదితర అంశాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు ప్రాక్టికల్ గా చేసి చూపించి అవగాహన కల్పించారు. ఏదైనా ప్రమాదం జరిగితే మొదటి గంట గోల్డెన్ ఎవరని దగ్గరలో ఉన్న ఆసుపత్రికి







క్షతగాత్రులను తరలిస్తే బతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి, అధ్యాపకులు, ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డి( టి ఎస్ ఆర్ టి సి) బస్టాండ్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23: కామారెడ్డి పట్టణంలోని ( టీఎస్ ఆర్టీసీ) కొత్త బస్టాండ్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ, గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గెలిచిన తొందరలోనే మహాలక్ష్మి ఉచిత బస్ పథకం రావడం చాలా సంతోషకరం అని చెప్పడం జరిగింది కామారెడ్డి బస్టాండ్ లో బస్సులో మహిళలతో మాట్లాడి మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు డిపో మేనేజర్ తో మాట్లాడి కామారెడ్డిలో ఉన్న బస్సులు ప్రస్తుతం ఎన్ని ఉన్నాయి సరైన సమయంలో బస్సులు అందించండి అలాగే కాలేజ్ విద్యార్థులకు ఇబ్బంది కాకుండా చూడాలని మరియు అరుణాచలం కి బస్సు కేటాయించాలని



వారు తెలియజేశారు బస్టాండ్లో మరుగుదొడ్లు మరియు మంచి నీళ్లు సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ ఇందిరా,కి తెలియజేశారు ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డ్ కౌన్సిలర్ పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ,సలీం, పంపరి శీను, అనూష ప్రసన్న,సుగుణ,పాల్గొన్నారు...

# చౌడాపూర్ మండలం లోని లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించడి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 23 చౌడాపూర్ మండల కేంద్రానికి విచ్చేసిన వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ కి వాసు చందర్ కి మండల ఎంరో ప్రభువులు గారికి చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌడాపూర్ మండలం లో ఉన్న ప్రొబిటెడ్ ఆఫ్ ప్రాపర్టీస్ లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించండి అని వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో చౌడాపూర్ మండల అధ్యక్షుడు ఏల్పటి అశోక్ కుమార్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ జడ్పీటీసీ రాందాస్. చెవ్వ యాదయ్య .మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్.వెంకటయ్య గౌడ్.చకాల్ పల్లి మాజీ సర్పంచ్



శేఖర్.వెంకట్ మక్త వెంకటపూర్ వెంకట్. సంటి యాదయ్య గోపాల్.మండల ప్రజలు పల్గొనరు...

# ఎనిమల్ బర్త్ కంట్రోల్ వర్మి కంపోస్ట్ కేంద్ర పర్యటన

**- పలు ప్రాంతాల సందర్శన**
**- మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి**

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: వీధి కుక్కలు నివాసితులకు మరియు రవాణా దారులకు ప్రధాన ఆందోళన కలిగిస్తున్నాయని అనేక ఫిర్యాదులు అందడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు సి డి ఎం ఎ ఆదేశాలమేరకు కమిషనర్ ప్రసన్న రాణి వాటిని అదుపు చేయుటకు శునకాల జనన నియంత్రణ జరిపే ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించారు. ఏ బి సి లోని ఆపరేషన్ థియేటర్,ఆపరేషన్ అనంతరం సంరక్షణ పరిచే గదులను పరిశీలించారు. 2022 సంవత్సరం వరకు శునకాల జనన నియంత్రణ జరిపి ప్రస్తుతం వాడకంలో లేకపోవడంతో శునకాల జనన నియంత్రణ కొరకు మరల తిరిగి ప్రారంభించుటకు తేది : 24-07-2024 రోజున మధ్యాహ్నం 3 గంటలకు పురపాలక సంఘంలో ఎన్జీవో లు,ప్రైవేట్ ఏజెన్సీ , వెటర్నరీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో విద్యుత్,నీటి సంబంధిత సమస్యలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. అన్ని గదులను శుభ్రం చెపించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు. 6 వ వార్డులోని వర్మీ కంపోస్ట్ యార్డ్ ని కమిషనర్ పరిశీలించారు. తడి చెత్త ద్వారా ఎరువు తయారీ విధానాన్ని పరిశీలించి 60 నుండి 90 రోజుల వరకు తయారైన ఎరువును విక్రయిస్తున్నార లేదా అని రిజిష్టర్ నీ తనిఖీ చేశారు. కూరగాయలు,ఆకులు వంటి చెత్త ను చిన్న చిన్న ముక్కలుగా చేసి చాపర్ మిషన్ సరిగా పని చేస్తుందా అని మిషన్ లో చెత్త వేపించి పరిశీలించారు. ఎరువు ఎప్పటికప్పుడు విక్రయించాలని ఆదేశించారు. అనంతరం హౌజింగ్ బోర్డ్ లో ఇంటి పక్కన ఉన్నటువంటి 12 ఫీట్ రోడ్డును ఆక్రమించి, మిషన్ భగీరథ పైప్ లైన్ పైన సిమెంట్ పలకలతో రోడ్డు ఆక్రమణ చేశారన్న ఫిర్యాదు మేరకు పరిష్కారానికై నేరుగా కమిషనర్ వెళ్లడం జరిగింది. వెంటనే చుట్టూ పక్కల గృహాల వారి డాక్యుమెంట్ లను, మున్సిపల్ మ్యాప్ పరిశీలించి ఆక్రమణకు గురైనట్లైతే వెంటనే నోటీసులు జారీ చేసి తొలగించాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశించారు. 32 వ వార్డులోని ఎర్ర చెరువు కట్ట వద్ద చౌడలమ్మ దేవాయలం నిర్మాణ పనులు స్లాబ్ స్థాయిలో ఉండగా అట్టి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కమిషనర్ ని యాదవ సంఘం తరపున విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా నిర్మించిన మూత్ర శాలలను,నీటి ట్యాప్ ఏర్పాట్లను,విద్యుత్ పనులను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ రోజు పాఠశాలకు వస్తున్నారా,మధ్యాహ్న భోజనం బాగుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట శాలలో భోజన తయారీని పరిశీలించారు. భోజనాలు తయారు చేస్తున్న వారితో మాట్లాడారు మీరు ఎస్ హెచ్ జి మెంబెర్స్ కదా ఎంత మంది వంట తయారు చేస్తారు, రోజు పిల్లలకు సమయానికి భోజనాలు అందిస్తున్నారా అని అడిగి





తెలుసుకున్నారు. అంతేకాకుండా విద్యార్థుల కోసం తయారు చేసిన రాగి అంబలిని తాగి బాగుందన్నారు. కార్యక్రమంలో రంజిత్,అన్వేష్ రెడ్డి (ఏఈ లు ) దేవరాజు (డిపిఓ),సతీష్,వనిత,మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్ లు) , పయ్యావుల పూర్ణిమ ఎల్లం యాదవ గారుతదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి.

**- రామాయంపేట వ్యవసాయ శాఖ అధికారి రాజు నారాయణ.**

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 23: 28-06-2024 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి 18 నుండి 59 సంవత్సరాల్లోపు వయసు కలిగిన రైతులు అనగా 14-8-1965 నుండి 14-8-2006 కాలంలో జన్మించి ఉండాలి, రైతు బీమా పథకం కోసం దరఖాస్తు ఫారం తో పాటుగా పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డ్, మరియు నామిని ఆధార్ కార్డును జత చేయాల్సి ఉంటుంది రామయంపేట మండల వ్యాప్తంగా 696 మంది రైతులకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు రావడం జరిగింది వీరిలో 18 నుంచి 59 సంవత్సరాలు వయస్సు కలిగిన రైతులందరూ రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ తెలిపారు. ఇంతకుముందు పట్టాదారు



పాస్ పుస్తకం కలిగిన రైతులు మరల దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు అదే విధంగా రైతు బీమా ఎల్ఐసిఐడి కలిగి ఉన్న రైతులు ఏమైనా సవరణలు చేసుకోదలుచుకుంటే ఈ నెల 30వ తేదీ వరకు సవరణ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది మరిన్ని వివరాలకు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని గాని మండల వ్యవసాయ కార్యాలయంలో గాని సంప్రదించాల్సిందిగా తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ పైన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందన.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 23: తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ లో పాల్గొన్న ఎమ్మెల్సీ శేరి సుబాష్ రెడ్డి,ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సంజయ్,మర్రి రాజశేఖర్ రెడ్డి, పాడికౌశిక్ రెడ్డి,సుదీర్ రెడ్డి. తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఆశించాం. దక్కింది శూన్యం. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారు.బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ గారు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశాం. ములుగు యూనివర్సిటీకి అదనపునిధులు,బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ,కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదు. ఐఐఎం సహా నేషనల్ ఇన్ స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని మేము కోరినప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు.తెలంగాణ నుంచి ముంబై-నాగపూర్, బెంగళూరు-చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదు.మెగా పవర్ లూమ్ క్లస్టర్ తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదు. తెలంగాణకి మరోసారి ఈ కేంద్ర బడ్జెట్లో దక్కింది గుండుసున్నా. తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి.16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ కు, బీహార్ కి దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి.స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది.ఎందుకు ప్రాంతీయ శక్తులను బలోపేతం చేసుకోవాలో మరోసారి ఈ ఘటన మాకు తెలియజేస్తోంది. పార్లమెంట్లో కూర్చున్న బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్లో మాట్లాడలేదు. ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్లో గనుక ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్ళు 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం గుడ్డు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారు.ఆంధ్రప్రదేశ్ కి నిధులు ఎక్కువ ఇచ్చినందుకు మాకు ఏం బాధ లేదు. సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపుల పైన, వారు బాగుండాలనికోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ అనే పదం ప్రస్తావించలేదు. ాజధాని అమరావతి కోసం, పోలవరం తో, పాటు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామని చెప్పారు.ఏపి ఇండస్ట్రీయల్ కారిడార్లకు ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన భారీ నిధుల పట్ల మాకు ఎలాంటి దుగ్ధలేదు, సంతోషమే.కానీ ఆంధ్రప్రదేశ్ కు బీహార్ కి మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన మీరు తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు.

# సమస్యల వలయంలో రాజీవ్ నగర్ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు.

**- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి.**
**- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.దేశ నాయక్ మండల కార్యదర్శి ఎస్. మల్లేష్.**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని మూడో వార్డులో భాగమైన సాయిరాం టాకీస్ వెనకాల ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలలో నీ సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం సిపిఎం బృందం పర్యటించింది. పేదల నిర్మించుకున్న రాజీవ్ నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలు, రోడ్డు నిర్మాణాలు ,చేపట్టాలని కాలనీలో గల ముళ్ళ పొదలు, ముళ్ళ కంపాలను, సంబంధిత అధికారులు అధికారులు వెంటనే తొలగించే విధంగా చూడాలని,కాలనీవాసులు వర్షాకాలం అయినందున పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి పాములు బెడద ఎక్కువ అయిందని,మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రధాన రహదారి నుంచి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు నేతల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్, మండల కార్యదర్శి మల్లేష్ లు మాట్లాడుతూ రాజీవ్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సమస్యలపై సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మీ సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని, కాలనీలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, కాలనీవాసులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఏబిసిడిఈ ఎఫ్ బ్లాక్ లలో లెట్రిన్ సౌకర్యం ఉన్న వాటికి డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా వీధి స్తంభాలకు లైట్లు లేకపోవడంతో రాత్రిపూట ఇళ్లల్లోకి పాములు వస్తున్నాయని, [redacted]

ఇబ్బంది పడుతున్నారని, అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వర్షం పడితే కాలనీవాసులు నానా ఇబ్బందులు పడి వెళ్లాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.డబల్ బెడ్ రూమ్ కాలనీలలో ఏ బి సి డి ఇ ఎఫ్ బ్లాకులలో లెట్రిన్సు ఉన్న వాటికి కనెక్షన్ ఇవ్వకపోవడంతో మహిళలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు. అదేవిధంగా స్తంభాలకు లైట్లు లేక రాత్రిపూట ఇండ్లలోకి పాములు వస్తున్నాయని, కాలనీవాసులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. బీటీ రోడ్డు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీగా ఉన్నటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పట్టాలు ఉన్న పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.152 ఇండ్లకు ఒకటే బోరు ఉండడం వలన మంచినీళ్లకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. రాజీవ్ నగర్ కాలనీలో పెట్రోల్ బంకు మెయిన్ రోడ్డు నుంచి కాలనీకి బీటీ రోడ్డు వేయాలని కాలనీవాసులు సిపిఎం బృందం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు లేక వర్షం పడితే పోరా నటువంటి పరిస్థితి ఉందని అన్నారు. మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలని, ముళ్ళ పొదలను తొలగించాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట పాముల బెడద ఉందని అన్నారు. ఎంపీ ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కాలనీలో ఉచిత విద్యను ప్రారంభించారని, కాలనీ అభివృద్ధి బాధ్యతలు తానే స్వయంగా చేపట్టనున్నట్లు రాజీవ్ నగర్ కాలనీని వెలుగు జిలుగుల రాజీవ్ నగర్ కాలనీగా ఏర్పాటు చేస్తామని అన్నారని, ఎన్నికలు గడిచి రెండు నెలలు కావస్తున్న నేటికీ రాజీవ్ నగర్ కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, కాబట్టి ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈనెల 29వ తారీకు నాడు ఆర్డిఓ ఆఫీస్ ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ నిర్మల,కాలనీవాసులు పెంటమ్మ, కాశమ్మ, కలమ్మ, సురేష్ ,ఆరిఫ్, రాజీవ్ నగర్ కాలనీలో యువకులు నాని, [redacted] లు లక్ష్మీదేవి అలివేల [redacted]వాసులు తదితరులు

# బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందించిన ఎమ్మెల్యే మనోహరన్న



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 23 అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాండూరు పట్టణంలోని సాయిపూర్ కు చెందిన నమృతకు రూ.2,50,000/- (రెండు లక్షల యాభై వేలు) ఎల్ఓసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

# త్వరలో 1500 మంది టీచర్లకు పదోన్నతులు?



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూలై 23: తెలంగాణలో మిగిలిన ఉపాధ్యాయ పోస్టులను కూడా పదోన్నతులతో భర్తీ చేయాలని రేవంత్ సర్కారు భావిస్తోంది. ఖాళీలకు సంబంధించి జిల్లాలు, సబ్జెక్టుల వారీగా జాబితాను రూపొందించమని డీఈవోలను విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1500 ఖాళీలు ఉన్నట్లు అంచనా. వారందరికీ ప్రమోషన్లు వస్తాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కాగా ఇటీవల 19వేల మంది టీచర్లకు సర్కార్ పదోన్నతులు కల్పించింది.